VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

సంపుటి 20 సంచిక 124 | విజయవాడ 10-8-1970 సోమవారం | 6 పేజీలు 12 పై.

ఆంధ్రప్రదేశ్ పంచదార ఉత్పత్తిదారుల ఇబ్బందులు

హైదరాబాద్, ఆగస్టు 9

ఈ సీజన్‌లో ఉత్పత్తిన పంచదారలో 80 శాతం పంచదార కొనుగోలుదారులు లేక గిడ్డంగులలో నిలబడి వుండడంచేత ఆంధ్రప్రదేశ్ పంచదార ఉత్పత్తిదారులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

మెదక్ జిల్లాలో వ్యవసాయ కార్మికులపై లాఠీఛార్జి

90 మంది అరెస్టు : బంజర్ల ఆక్రమణ సందర్భంగా పోలీసు అమానుషకాండ

నర్సాపూర్ ఆగస్టు 9

మెదక్‌జిల్లా, నర్సాపూర్ తాలూకా పుట్టగూడ, పొన్నకంచె గ్రామాలకు చెందిన 600 మంది వ్యవసాయకార్మికులు నేడు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన 60 ఎకరాల బంజరు భూమిని ఆక్రమించుకొని దున్నుచుండగా పోలీసులు అమానుషంగా లాఠీచార్జి చేసి 90 మందిని అరెస్టుచేశారు.

నేటి భూ ఆక్రమణ దళానికి శ్రీయుతులు ఎం. మల్లయ్య, పాండు, టి. వీరయ్య, లక్ష్మయ్య నాయకత్వం వహించారు.

ప్రశాంతంగా భూ ఆక్రమణ ఉద్యమంలో పాల్గొంటున్న వ్యవసాయ కార్మికులపై పోలీసులు అరిసిన దౌర్జన్యకాండను తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పరశర్ రెడ్డి ఖండించారు.

క్లాక్‌టవర్‌వద్ద కార్యక్రమం

కొనసాగింపుకు నగర కమ్యూనిస్టుసమితి నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 9

సుల్తానాబజారులోని క్లాక్‌టవర్ వద్ద రేపు సాయంత్రం ఆరుగంటలకు నిర్ణయించిన కార్యక్రమంలో ఏ మార్పూ లేదనీ, హైదరాబాదునగర కమ్యూనిస్టు సమితి ప్రకటించింది.

ఖండనగానాలతో ఏ విధమైన సమావేశాలు గానీ, ఊరేగింపులుగానీ అవసరమవుతాయని పోలీసు కమిషనర్ నిషేధాజ్ఞలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులందరికీ విదితమే.

నిషేధాజ్ఞలు విధించినందువల్ల కార్యక్రమం మార్పు ఏమీ వుండదనీ, పరస్పర పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పార్టీ కార్యకర్తలకు, సానుభూతి పరులకు, పట్టణ పౌరులకు సమితి విజ్ఞప్తి చేసింది.

సూర్యాపేటలో

నివేశన స్థలాలు ఆక్రమణ

కమ్యూనిస్టు, డి.యం.కె.ల వాయకత్వాన

సూర్యాపేట ఆగస్టు 9

నల్గొండజిల్లా సూర్యాపేటలో కమ్యూనిస్టు, యం. కె. కార్యకర్తలు 500 మంది ఈ రోజు ఇళ్ళ స్థలాలను ఆక్రమించారు.

అంతకు ముందు ప్రర్యాంగడమైన పూజ గింపు జరిగింది. ఆక్రమణ జరిగిన ప్రాంతాలకు "మద్రాసునగర్" "అన్నానగర్" అని పేర్లు పెట్టారు.

తమిళనాడులో అరెస్టుల పెరుగుదల

మద్రాసు, ఆగస్టు 9

భూ ఆక్రమణ ఉద్యమం సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం ఇంతవరకు 3,338 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేసింది.

సారవంతమైన కావేరిడెల్టా ప్రాంతంలోని ఒక్క తంజావూరు జిల్లాలోనే 2093 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

రాత్రిలో ఎక్కడకూడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పరిస్థితి ప్రశాంతంగా వుంది.

అరెస్టుల వివరాలు:

తంజావూరు 2093, రామనాథపురం 255, కొయంబత్తూరు 200, మధురై 191, దక్షిణ ఆర్కాట్ 185, సేలం 81, తిరుచ్చి 80, సౌత్ ఆర్కాట్ 70, తిరునల్వేలి 60, ఉత్తర ఆర్కాట్ 59, నీలగిరి 27, ధర్మపురి 27.

భూ పోరాట నిధి

"విశాలాంధ్ర" సంపాదకవర్గ విరాళం

విజయవాడ ఆగస్టు 9

భూ ఆక్రమణ పోరాట కార్యవరణ సంఘం పిలుపునందుకుని విశాలాంధ్ర దిన, వార పత్రికల సంపాదకవర్గం భూ పోరాట నిధికి 100 రూపాయలు విరాళంగా యిచ్చింది.

భూ పోరాట ఫండ్ కి విరాళాలు పంపే వారి జాబితా విశాలాంధ్ర పత్రికలో ప్రతిదినం ప్రకటించడానికి సంపాదక వర్గం నిర్ణయించింది

అలహాబాద్‌లో నిషేధాజ్ఞలు

అలహాబాద్, ఆగస్టు 8

రేపటినుంచి కమ్యూనిస్టు తదితర వామపక్ష పార్టీలు తలపెట్టిన భూ పోరాటం, ఆగస్టు 10 నుంచి విద్యార్థులు చేసే సమ్మెల సందర్భంగా అలహాబాదులో నిషేధాజ్ఞలను జారీ చేశారు.

బీహార్‌లోని ఒకే జిల్లాలో 1,113 ఎకరాల ఆక్రమణ

168 మంది కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

పాట్నా, ఆగస్టు 9

బీహార్‌లోని షహబాదజిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేటి వుదయం కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు 1,113 ఎకరాల భూమిని అక్రమించి, భూమి లేని పేదలకు పంచిపెట్టారని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథసర్కార్ యు. యన్. ఐ. విలేకరికి నేడు తెలియజేశారు.

ఆక్రమించిన భూమిలో బిహార్ సిద్‌వాలియా సంవత్సర మిల్లుకుచెందిన "మినుదేవక్షేత్రం" అనిపిలవబడే 600 ఎకరాలభూమి కూడా వున్నది.

బీహార్‌లో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రారంభమైన భూ ఆక్రమణ ఉద్యమం సందర్భంగా తొలిరోజున నేడు గయా, షహబాద్, సరన్, జిల్లాలలో 168 మందిపార్టీ కార్యకర్తలను అరెస్టుచేశారు.

వీరిలో గయా జిల్లాలో 113మందిని షహబాద్‌జిల్లాలో 5 గురిని సీవాన్‌జిల్లాలో 49 మందిని అరెస్టుచేశారు. వీరిలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బిజాల్‌సింగ్ వున్నారు. శ్రీ బిజాల్‌సింగ్ నాయకత్వాన ఈ 49 మంది సరన్‌జిల్లాలోని బిహార్ సిద్‌వాలియా సంవత్సర మిల్లుకు చెందిన 600 ఎకరాల భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అరెస్టుచేశారు.

యస్. యస్. పి భూ ఆక్రమణ ఉద్యమం

యస్. యస్. పి. నాయకత్వాన నేడు పూర్ణియా జిల్లాలో పెద్ద ఎత్తున భూఆక్రమణ ప్రారంభమైంది. భూ ఆక్రమణ ఉద్యమానికిపార్టీ అధ్యక్షులు శ్రీ కర్పూరీఠాకూర్, యస్. ఎం. జోషి నాయకత్వం వహించారు.

నాందేడ్ జిల్లాలో శ్రీ రామానంద తీవారీ నాయకత్వాన భూ ఆక్రమణ ఉద్యమం ప్రారంభమైంది.

పి.యస్. పి. ఆధ్వర్యాన

పి. యస్. పి. నాయకత్వాన ప్రారంభమైన భూ ఆక్రమణ ఉద్యమం నాందేడ్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై వుంది.

"భూఆక్రమణ ఉద్యమాన్ని నిర్బంధ చర్యలు అణచలేవు"

శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి స్పష్టీకరణ

వీరాల ఆగస్టు 9

పెల్లుబుకుతున్న భూ ఆక్రమణ పోరాటాన్ని నిర్బంధదర్యాలద్వారా అణిచివేయటం సాధ్యంకాదని ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి నేడు ప్రకటనలో పేర్కొన్నారు.

అరెస్టులపై శ్రీ యల్లమందారెడ్డి ఒక ప్రకటనచేస్తూ ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

తమిళనాడులో కమ్యూనిస్టు నాయకుల అరెస్టు వార్తలను విని విభ్రాంతి చెందాను. దుర్బుద్ధితో చేసిన ఈ అరెస్టులను ఖండిస్తున్నాను. పంజాబ్, బీహార్‌లలో వేలాది మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడాన్నికూడా ఖండిస్తున్నాను.

హైదరాబాద్‌లో నిషేధాజ్ఞలు విధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వచర్యలను కూడ ఖండిస్తున్నాను.

ఈరోజు అన్ని ప్రజాతంత్ర వ్యతిరేకమైనవి. అనవసరమైనవి. నిర్బంధకాండ ద్వారా పెల్లుబుకుతున్న భూ ఆక్రమణ పోరాటాన్ని వారు అణచలేరనేది స్పష్టం. అరెస్టు అయిన వారి సంబంధిని విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. అరెస్టులకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని వినిపించవలసిందిగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

50 వేల ఎకరాల ఆక్రమణ రాజస్థాన్‌లో

జైపూర్, ఆగస్టు 9

రాజస్థాన్‌లో భూ ఆక్రమణ పోరాటం తారీ దశలో 50 వేల ఎకరాలను ఆక్రమించడం జరిగిందని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ప్రకటించింది.

భూ ఆక్రమణ పోరాటం రెండవ దశ నేడు ప్రారంభమైంది.

అల్వార్ జిల్లాలో గ్రామంలో అడవి భూములను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు నేడు ఆక్రమించారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అరెస్టు చేశారు.

రాష్ట్రపతి జన్మదినోత్సవం నేడే

న్యూఢిల్లీ, ఆగస్టు 9

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి [illegible] రేపటి 16 వ పంపత్సరాలు పూర్తవుతాయి.

గత సంవత్సరం రాష్ట్రపతి భవనాన్ని అలంకరించిన తరువాత, శ్రీ గిరి [illegible] త్సవం జరుపుకోవటం యిదే ప్రథమం. రేపు వుదయం 10-30 గంటలకు మొఘల్ గార్డెన్స్‌లో రాష్ట్రపతి ప్రజలను కలుసుకుంటారు.

తిరోగమనం



కేంద్రంపై మధులిమాయే పెట్టిన అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది—వార్త.

(నేవనల్ హెరాల్డ్ సౌజన్యంతో)

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల అభివృద్ధి

—వెంకట్రామన్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 9

ప్లానింగ్ కమిషన్ నూతనంగా ఆమోదించుజద్వారా కొద్ది సంవత్సరాలలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు పరిస్థితి మెరుగు కాగలదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడిక్కడ అన్నారు.

శ్రీ ఆర్. వెంకట్రామన్ యిక్కడ తెలంగాణా విద్యుత్ విషయమై చర్చలు జరిపి ఢిల్లీ వెళుతూ యీ విషయాన్ని చెప్పారు.

ప్లానింగ్ కమిషన్ చేసిన నూతనంగా కేంద్రప్రభుత్వం ఆమోదించవలసివస్తున్నందుకు ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్లానింగ్ కమిషన్ సూచనల వలన ప్రభుత్వ రంగ పరిశ్రమలకు వస్తున్న నష్టాలు తగ్గిపోయి కొద్ది సంవత్సరాలలో లాభాలు రాగలవన్నారు.

చిన్నకార్ల ప్రాజెక్టు

చిన్నకార్ల ప్రాజెక్టును స్థాపించటకు ప్లానింగ్ కమిషన్ సుముఖత తెలుపలేదన్నారు. విదేశాలకొరతే దీనికు కారణమన్నారు ఆయన.

చిన్నకార్ల ప్రాజెక్టుకు ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వుందని ప్లానింగ్ కమిషన్ భావించడం లేదన్నారు.

స్కూటర్ల ఫ్యాక్టరీకి ప్లానింగ్ కమిషన్ ప్రాధాన్యత యిస్తున్నదన్నారు. విదేశ సహకారంతో స్కూటర్ల ఫ్యాక్టరీని స్థాపించటకు ఎలాంటి యిబ్బందీ వుండదన్నారు.

విదేశ సంస్థల సహకారంతో స్థాపించదగిన పరిశ్రమల జాబితా నొకదానిని విదేశీ పెట్టుబడుల బోర్డు ప్రకటించిందన్నారు. ఈ జాబితాలో స్కూటర్ల ఫ్యాక్టరీ గూడ వుందని ఆయన అన్నారు.

రాష్ట్రప్రణాళికలో తెలంగాణా ప్రాంతపువాటా

అసమగ్రంగా చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 9

రాష్ట్ర ప్రణాళికలో తెలంగాణా ప్రాంతానికిచేస్తే వాటా విషయమై జరిగిన చర్చలు అసమగ్రంగా ముగిశాయి

ప్రణాళికలో 40 శాతానికి లగ్గకుండా తెలంగాణా ప్రాంతంలో అర్థ పెట్టాలన్న ప్రాంతీయ సంఘం కోర్కెపై ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ ముఖ్య ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ చొక్కారావులతో చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామన్‌ల మధ్య చర్చలు జరిగాయి. ఉపముఖ్యమంత్రి శ్రీ చొక్కారావులుగూడా హాజరయ్యారు.

చర్చలు ముగియలేదని శ్రీ వెంకట్రామన్ చెప్పారు. ఆయన నేడు ఢిల్లీ వెళ్ళిపోయారు. రాష్ట్రప్రభుత్వం, ప్రాంతీయ సంఘం మధ్యగల అభిప్రాయ భేదాలు పూర్తిగా పరిష్కరించ జరిగేలేదు శ్రీ వెంకట్రామన్ చెప్పారు.

ఈ విషయమై తిరిగి సమావేశం జరగగలదని ఆయన అన్నారు.

ఈ రోజు మంత్రిత్వశాఖలకును యీ విషయానికి సంబంధించిన వివరాలకును తాను చర్చలు జరపవలసిన చెప్పారు,

ప్రాంతీయ కమిటీ చేసిన పెక్కు డిమాండ్లను పరిష్కరించటకు పెక్కు కష్టాలు వున్నవని ఆయన అన్నారు.

బస్సు ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు సహాయం

హైదరాబాద్, ఆగస్టు 10

గత గురువారం విజయవాడ డివిజన్‌లోని కైకలూరు సమీపాన గల లెవెల్ క్రాసింగ్ వద్ద బస్సు, రైలు ఢీకొన్న ఫలితంగా జరిగిన ప్రమాదానికి గురైన వారికి సంబంధి చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ రు. 7,100 మంజూరు చేసిందని కార్పొరేషన్ అధికారులు తెలియజేశారు.

ప్రమాదంలో మరణించినవారి, తీవ్రంగా గాయపడినవారి కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి రు. 300 చొప్పున ఉపశమనంగా యిస్తారు.

బరోడా కోట భూముల ఆక్రమణకు యత్నం

శ్రీ బాలచంద్ర త్రివేది ప్రభృతుల అరెస్టు

బరోడా, ఆగస్టు 9

బరోడా మహారాజాఫతేసింగ్ గైక్వాడ్‌కు చెందిన లక్ష్మీ విలాస్ ప్యాలెస్ భూములను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు యీ రోజు ఉదయం ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు.

ఈ సందర్భంగా 27 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ముగ్గురు స్త్రీలు కూడ వున్నారు.

విషేశాజ్ఞలను ఉల్లంఘించారనే సాకుతో ఈ అరెస్టులు జరిగాయి.

వట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ బాలచంద్రాత్రివేది నాయకత్వాన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భూములను ఆక్రమించుకునేందుకు మందిదద్వారాబాదనుండి ప్రదర్శనగా బయలుదేరారు. లక్ష్మీవిలాస్ ప్యాలెస్‌కు 200 గజాల దూరంలో ప్రదర్శన వున్నప్పుడు విషేశాజ్ఞలను దిక్కరించారనే పేరిట పోలీసులు అరెస్టుచేశారు.

బరోడా మహారాజా భూములను ఆక్రమించుకుంటామని కమ్యూనిస్టుపార్టీ ప్రకటించిన దృష్ట్యా నగరంలో విన్నటినుండి విషేశాజ్ఞలను విధించారు.

గుజరాత్ కమ్యూనిస్టుపార్టీశాఖ కార్యదర్శి శ్రీ సుధోద్ మెహతా న్యాయవాదులతో మాట్లాడుతూ. రాష్ట్రంలో రెండవ దశ భూ పోరాటం ఆగస్టు 16 నుండి ప్రారంభమవుతుందని అన్నారు. ఈసందర్భంగా కచ్‌జిల్లాలోని "సుందర్‌పట్టి" ప్రాంతంలో ఆక్రమణ ప్రారంభమవుతుంది

జూలై ఒకటవ తేదీనుండి ప్రారంభమయిన దేశవ్యాపిత పోరాటం అక్టోబరు 30 వ తేదీతో ముగుస్తుంది.

యు. పి. లో ఉధృతంగా భూముల ఆక్రమణ

ఉత్తరప్రదేశ్‌లో భూముల ఆక్రమణ ఉద్యమాన్ని యీరోజు మరింత ఉధృతంగా సాగించాలని కమ్యూనిస్టుపార్టి నిర్ణయించింది.

గత 5 వారాలుగా జరుగుతున్న ఉద్యమాన్ని యీరోజునుండి ఉధృతంచేసి మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని నిర్ణయించారు.

ప్రజా ఉద్యమాల ద్వారానే భూ సంస్కరణలు సాధ్యం

మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ గోష్ఠిలో శ్రీ మోహిత్‌సేన్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఆగస్టు 9

ప్రజా ఉద్యమాలద్వారానే అత్యవసరమైన భూ సంస్కరణలు సాధ్యపడతాయని కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు శ్రీ మోహిత్‌సేన్ నేడు యిక్కడ మార్క్సిస్టు ఎడ్యుకేషనల్ సొసైటి నిర్వహించినగోష్ఠిలో పాల్గొంటూ అన్నారు.

ప్రస్తుతం మూడు తరహాల గుత్తపర్యాలు, అనగా పారిశ్రామిక, వ్యాపారిక, విదేశ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతో వున్నదని అన్నారు.

ఈ మూడు తరహాల గుత్తపర్యాలు, ప్రజాతంత్ర ఉద్యమాలద్వారా సాధించిన ప్రయోజనాలకే కాకుండా భవిష్యత్తులో సాధించవలసిన పురోగమనానికికూడా ప్రమాదకారిగా తయారయ్యాయని ఆయన అన్నారు.

భారత పరిస్థితులకు అనుగుణంగా ప్రజాస్వామ్యం, సోషలిజం సాధనకు జరుగుతున్న పోరాటంలో భూ సంస్కరణల ఆవశ్యకత ఎంతో వున్నదు నక్సలైట్లన్న సమాజపు వక్రతలు నొక్కి చెప్పారు.

అడ్మినిస్ట్రేటర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పన్. ఎ. సేన్ మాట్లాడుతూ దున్నేవాడికి భూమిపై యజమాన్యపు హక్కు వుండాలనీ అధికోత్పత్తిని ప్రోత్సహించేందుకు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కలిపించే పాలసీ వుండాలని ఆయన అన్నారు.

దేశ ఉత్పత్తుల వనిజీకి సమర్థవంతమైన వనిజీ వ్యవస్థ ఒకటి వుండాలనీ, వ్యవసాయ ఉత్పత్తుల దోపిడీ వ్యాపారం ప్రభుత్వం అధీనంలో వుండి, చిల్లర వ్యాపారం సైతం సహకార సంస్థలకు చదిలి వేయాలని ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గౌతమ్‌మాథుర్ మాట్లాడుతూ సంస్కరణలను పారిశ్రామిక రంగానికి అన్వయించినప్పుడే భూ సంస్కరణలు చేపట్టడంలో అర్థం వుంటుందని అన్నారు.

పంజాబ్‌లో 200 మంది అరెస్టు

చండీఘర్, ఆగస్టు 9

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ప్రారంభమైన భూ ఆక్రమణ పోరాటం సందర్భంగా పంజాబ్ నేడు 200 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేసినట్లు ఇక్కడికి అందిన అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

శ్రీ సత్యపాల్‌డాంగ్ ఖండన

శ్రీ బసంత్‌సింగ్ హత్యపై

ఖమ్మం, ఆగస్టు 9

స్వతంత్రపార్టీ నాయకత్వాన ప్రారంభమైన భూ ఆక్రమణ పోరాటం సందర్భంగా పంజాబ్ నేడు 200 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేసినట్లు ఇక్కడికి అందిన అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

యుద్ధ విరమణ పర్యవేక్షణ సమస్యపై త్వరలో ఒప్పందం

పశ్చిమాసియాపై రాజకీయ పరిశీలకుల అంచనా

కైరో, ఆగస్టు 8

సూయజ్ కాల్వ ప్రాంతంలో ఈజిప్టు, ఇజ్రాయిల్‌ల మూడుమాసాల యుద్ధవిరమణను ఏ విధంగా పర్యవేక్షించాలో అన్న సమస్యపై త్వరలో ఒక ఒప్పందం కుదరవచ్చు.

అమెరికా శాంతి ప్రతిపాదనల ప్రకారం ఆరబ్, ఇజ్రాయిల్ దేశాలు మూడు మాసాల పాటు యుద్ధాన్ని విరమించాలి.

ఇది ఇలా వుండగా ఐక్యరాజ్యసమితి పర్యవేక్షకులు సూయజ్‌కాల్వ ప్రాంతంలో తమ పనిని నిర్వర్తించటకు సిద్ధంగా వున్నారు.

యుద్ధవిరమణ భారతీయ కాలమాన ప్రకారం శనివారం తెల్లవారు ఝామున 3 గంటలనుండి అమలులో కి వచ్చింది.

ఆ తర్వాత ఎలాంటి సంఘటనలు జరగ లేదని ఈజిప్టు సైనిక అధికారులవల్ల తెలుస్తున్నది.

విరంతరం జెట్ విమానాల రొదతో, శతఘ్నుల ప్రేలుళ్ళతో సతమతమయ్యే ఈజిప్టు, ఇజ్రాయిల్ సైనికులు ప్రశాంత వాతావరణంలో గడుపుతున్నారు.

పర్యవేక్షణ ఏవిధంగా జరగాలో అన్న విషయమై అమెరికా ఐదారువరకు మాట్లాడ లేదు.

విమానాలద్వారా యుద్ధ విరమణను పర్యవేక్షించాలని భావింపబడుతున్నది.

సూయజ్ కాల్వకు ఇరువైపులా ఇజ్రాయిల్, ఈజిప్టుసైన్యాలు వున్నాయి. ఇరువైపుల సైన్యాలు యుద్ధవిరమణను భంగం చేయకుండా ఆకాశంలో విమానాలు అప్పుడప్పుడూ తిరుగుతూ పర్యవేక్షించవచ్చని భావింపబడుతున్నది.

జారింగ్ ప్రయత్నాలు

బరాసు, ఆగస్టు 8

ఆరబ్, ఇజ్రాయిల్ దేశాలమధ్య శాంతి సంధానాలు నెరపుటకై గున్నార్ జారింగ్ ఆయా దేశాల రాయబారులతో సంప్రదింపులు ప్రారంభించారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి అబ్దుల్లా ఎల్. ఎరియన్, జోర్డాన్ రాయబారి మహమ్మద్ ఎల్. వఫా, ఇజ్రాయిల్ రాయబారి యోసఫ్ టోలెడానోతో దఫాల వారీగా జారింగ్ సమావేశాలు జరిపారు.

శాంతి సంధానాలు ఏ ప్రాంతంలో, ఏ సమయంలో, ఏ స్థాయిలో జరిగేవున్న విషయమై ఇంతవరకు ఎలాంటి ప్రకటన వెల్వడలేదు. అయితే త్వరలో ఒక అవగాహనకు యీ దేశాలు రావచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

జారింగ్ కార్యాలయానికి ఇజ్రాయిల్ రాయబారి యోసఫ్ ఏకతా "యిలా శేవలం ప్రాథమిక చర్చలు మాత్రమే" అని అన్నారు.

"ఈ సమయంలో వివిధ విషయాలపై చర్చలు జరపవలసివున్నది." అని అన్నారు.

డాక్టర్ జారింగ్ మాస్కోలోని స్వీడన్ రాయబారి, అయితే ఆయన తన రాయబార కార్యకలాపాలను రద్దుచేసుకొని గత వారంలో న్యూయార్కు వెళ్లారు.

ఉథాంట్ ప్రకటన

ఎత్నిమానియాలో శాంతిని సాధించుటకై డాక్టర్ జారింగ్ ఆరబ్ ఇజ్రాయిల్ దేశాలతో త్రివర్చలు జరుపుతున్నారని ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు భద్రతా సమితితో ప్రకటించారు.

"ఇది అహ్వానింపదగిన ప్రథమ ప్రయత్నం" అనియన అన్నారు.

"శాంతిని సాధించాలని మనః పూర్వకంగా వాంఛించినప్పుడే చిన్నచిన్న అవరోధాలు తొలగిపోగలవు" అని ఆయన అన్నారు.

55 మంది భారత డాక్టర్లు మాస్కో పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

8 దేశాల్లో ఆస్పత్రులు నడిచేవే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించే నిమిత్తం 55 మంది భారతీయ డాక్టర్లు రేపు మాస్కోకు బయలుదేరి వెళతారు.

చికిత్సలో అనుసరిస్తున్న ఆధునాతన పద్ధతులను, ఆస్పత్రులు నడిచేవే విధానాన్ని గురించి తెలుసుకొనే అవకాశాన్ని భారత డాక్టర్లకు కల్గించేనిమిత్తం భారత మెడికల్ అసోసియేషన్ ఈ పర్యటనను ఏర్పాటు చేసింది.

ఈ బృందం మాస్కో, లెనిన్‌గ్రాడ్, పారిస్, లండన్, అమ్‌స్టర్‌డామ్, ఫ్రాంక్‌ఫర్ట్, జెనీవాలలో రెండు వారాలపాటు పర్యటిస్తుంది.

భూటాన్ ఆస్పత్రికి రు. 60 వేల విరాళం

రాష్ట్రపతి చే

జల్‌పాయ్‌గురి, ఆగస్టు 8

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇటీవల భూటాన్ సందర్శించినపుడు భూటాన్ ప్రభుత్వ అనుమతి నిర్మాణానికి 50,000 రూపాయల విరాళంయిచ్చారు. ప్రస్తుతమున్న ఆసుపత్రికి కూడా వదిపేల రూపాయలు విరాళం యిచ్చారు.

ఈ మొత్తంలో ఎక్కువ భాగాన్ని చికిత్స చేసే పరికరాలను కొనడానికి ఉపయోగిస్తారు.

కావేరి జలాలపై ట్రిబ్యునల్

కరుణానిధి సముఖత

తిరుచినాపల్లి, ఆగస్టు 9

కావేరినదీజలాల వివాదాన్ని పరిష్కరించు కునేందుకు మైసూరు, మద్రాసు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగాలని తన ప్రభుత్వం భావించటంలేదని నిన్న యిక్కడ తెలియచేశాడు.

ఈ వివాదంపై ట్రిబ్యునల్‌ను నియమించాలని తమ ప్రభుత్వం భావిస్తుందని ఆయన అన్నాడు.

మైసూరు, మద్రాసు ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు వార్తలపై వ్యాఖ్యానిస్తూ పై విషయం చెప్పాడు.

కాల్పుల విరమణకు పాలస్తీనా గెరిల్లాల తిరస్కృతి

కౌలాలంపూర్, ఆగస్టు 8

అమెరికా ప్రతిపాదన ప్రకారం కాల్పుల విరమణను అంగీకరించే అరబ్ దేశాల నిర్ణయాన్ని కాల్చివేయవల్సిందిగా అల్పాతా అగ్ర నాయకత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు గెరిల్లా నాయకుడు ఒకడు ఇక్కడ చెప్పాడు.

ఇజ్రాయిల్‌ను మట్టుపెట్టేవరకు సాయుధ పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నాడు.

ముగ్గురు సభ్యులుగల అరబ్ ప్రతినిధి వర్గం యిక్కడ పర్యటిస్తున్నది. వారు ఎఫ్ఎ టుంకు అబ్దుల్ రహమాన్. ఉప ప్రధాని టున్ అబ్దుల్ రజాక్‌లను కలుసు కున్నారు. పాలస్తీనా సమస్యపై మలేషియా యిస్తున్న మద్దతుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

తమ సైన్యంలో అమెరికా, బరోపా దేశాలకు చెందిన వలంటీర్లుగానూ వున్నారని, తమ పోరాటం ముస్లిం పాలస్తీనియన్లకు మాత్రమే పరిమితం కాదనీ, తమ మాతృభూమినుండి సామ్రాజ్యవాద క్రిస్టియన్ పాలస్తీనియన్లనుకూడా సంహరించేందుకు గెరిల్లా నాయకుడు అబూహసన్ చెప్పాడు.

పాలస్తీనా భూమికి స్వాతంత్ర్యం లభించేంతవరకు నాయుద పోరాటం సాగిస్తామని అమ్మాన్‌నుండి పాలస్తీనా విమోచన సంస్థ పి. ఎల్. ఓ. ప్రకటించింది. అమెరికా శాంతి ప్రతిపాదనను తాము గౌరవించబోమని కాల్పుల విరమణ పాటించబోమని పి. ఎల్. ఓ. ప్రతినిధి ఒకడు చెప్పాడు.

కాల్పుల విరమణను ఉల్లంఘిస్తామని పాలస్తీనా విమోచన కార్యాచరణ సంస్థ (ఎ.ఓ.ఎల్.సి) ప్రతినిధి కూడా ఒకడు ప్రకటించాడు. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణను నాలో అమోదించిన విషయమైతే ఈ ఎ.ఓ.ఎల్.సికి పాలస్తీనా విమోచన ప్రకటనాధారిత సంస్థకు (పి. ఎల్. ఎల్. పికి) మధ్య అభిప్రాయ భేదంపెరిగింది కెయిరోలో బుధవారంనుండి కూడా ఈవిషయమై కొంత అభిప్రాయభేదం వచ్చింది. పి. ఎల్. ఓ. కేంద్ర కమిటీ కాల్పుల విరమణ విషయమై ఇంకా అధికారయుతమైన వ్యాఖ్యానంగాని, ప్రకటనగాని చేయలేదు. అయితే ఇదివరలో మాత్రం ఈ ప్రతిపాదనను వ్యతిరేకించింది.

టెల్ అవీవ్‌లో అనంతోత్సవాలు

టెల్‌అవీవ్, ఆగస్టు 8

ఎత్నిమానియాలో పోరాట విరమణ అమలు జరిగిందన్న వార్త రావడంతోనే అసంఖ్యాకంగా ఇజ్రాయిలీయ సెంట్రల్ టెల్‌అవీవ్‌లో హుషారుగా షికార్లు చేస్తూ విధుల్లోనృత్యగానాలతో సందడిచేసారు.

యువకులు తమ తలలపై టోపీలను గాలిలో ఎగురవేసి, చేతులు చేతులు పట్టుకొని వలయంగా తిరుగుతూ నృత్యంచేశారు.

అయితే ఈ ఆనందోత్సాహం గాంభీర్యంగా పుట్టుందా అన్న తమ సందేహాలు సైతం వారికి లేక పోలేదు. "ఈరాత్రి నాకు చాలా ఆనందంగా వుంది. అయితే రేపు ఇది విడిపిస్తుందా అన్నది సందేహం" అని అన్నాడు ఒక యువకుడు.

"ఈ వార్త విని నేను సంతోషంతో పొంగి పోయాను" అన్నాడు సూయజ్ పోరాటంలో ఒక కన్ను పోగొట్టుకొన్న గాలి గుమ్మటం పైనికుడొకడు.

నక్సలైట్ చర్యకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయ సేకరణ

కలకత్తా, ఆగస్టు 8

విద్యాసంస్థల్లో నక్సలైట్లు సృష్టించిన పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేవలం పోలీసు చర్యలు మాత్రమే పరిష్కారం. నక్సలైట్ల చర్యలకు వ్యతిరేకంగా ప్రజల అభిప్రాయాలను సేకరించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టరు వి.కె.ఆర్.వి. రావు నేడు యిక్కడ పత్రికల వారితో అన్నారు.

ఇందుకు టీచర్లు, విద్యార్థులు, యువజనులు, ప్రజలలో ఈ సమస్యలపై చర్చలు ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

విద్యార్థులలోని వివిధ వర్గాల వారితో చొరవ తీసుకొని వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరికలను, భావాలను గౌరవించాలని టీచర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి, యువజనుల సమస్యలపై చర్చకు అలిండియా రేడియో ఇంకా ఎక్కువ సమయాన్ని కేటాయించాలని ఆయన సూచించారు.

నక్సలైట్లు ప్రతి దానిని విధ్వంసం చేయాలని అనుకుంటున్నారు. విద్యా సంస్థలను, జాతీయ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేయటంవల్ల దేశంలో విప్లవం వస్తుందా అని ఆయన ప్రశ్నించారు.

పంజాబ్ స్వతంత్రపార్టీ కార్యదర్శి హత్య

పాటియాలా, ఆగస్టు 8

పంజాబ్ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యుడైన శ్రీ బసంత్‌సింగ్‌ను నేటి సాయంత్రం ఆయన గ్రామంలోని పొలంలో ఎవరో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు తుపాకితో కాల్చి చంపారు.

ఇంతవరకు అరెస్టు లేవీ జరగలేదు.

పాటియాలా జిల్లా నుండి బయటకువెళ్ళే మార్గాలన్నింటినీ పోలీసులను అప్రమత్తు లను గావించారు.

1968 మధ్యంతర ఎన్నికలలో పాటియాలా జిల్లాలోని దనౌలా నియోజకవర్గం నుండి ఆయన పంజాబ్ శాసనసభకు ఎన్నికైనారు.

గుర్తు తెలియని వ్యక్తులు స్టెన్‌గన్‌తో కాల్చి జరిపిన పోలీసులని తెలుస్తున్నది.

పోలీసు ఉన్నతాధికారులు హత్య జరిగిన ప్రదేశానికి వెళ్ళారు.

ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చెయ్యలేదు.

పంజాబ్ స్వతంత్ర పార్టీ వ్యవస్థాపకులైన నలుగురిలో శ్రీ సింగ్ ఒకరు.

రంగా విచారం

శ్రీ సింగ్ హత్యపట్ల తన గాఢ విచారాన్ని ప్రకటిస్తూ ఆయన కుటుంబీకులకు స్వతంత్ర పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా ఒక సందేశం పంపారు.

స్వతంత్ర పార్టీ నాయకుని ధీమా

అహమ్మదాబాద్, ఆగస్టు 8

ఇంకా కొంతమంది కాంగ్రెస్ సభ్యులు పార్టీ నుండి బయటకు పోయినప్పటికీ గుజరాత్‌లో తమ పార్టీ మనుగడకు భంగం వాటిల్లదని గుజరాత్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ హెచ్. యమ్. పటేల్ నేడు చెప్పారు.

నిన్న స్వతంత్రపార్టీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రసింగ్ జాదేజా రాజీనామాచేశారు.

శ్రీ పటేల్ నేడు ఒక ప్రకటనలో యిలా పేర్కొన్నారు. జాదేజారాజీనామాచేస్తూ ఇంకా కొంతమంది స్వతంత్ర పార్టీనుండి బయటకు వస్తారని పత్రికలలోవచ్చినవార్తలు సరియైనవి కావు. కొంతమంది స్వార్థపరులు పార్టీ నుండి విడిపోయి పార్టీకి కొంతనష్టం చేకూర్చినప్పటికి పార్టీ బలపడుతుందని ఆయన అన్నారు.

శ్రీ జాదేజా వరోక్షంగా మత కలహాలను రెచ్చగొడుతున్నారని శ్రీ పటేల్ తెలియచేశారు.

20 మంది మేస్త్రీల రిట్రెంచిమెంటు

హైదరాబాద్, ఆగస్టు 8

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన 20 మంది కాంట్రాక్టు సీనియర్ మేస్త్రీలను ఆగస్టు 4 నుండి రిట్రెంచి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మొహమ్మద్ అలీఫుద్దీన్ పట్టణ ఇంజనీరు శ్రీ యస. కె. మొయిద్దీన్‌ను కలుసుకొని ఈ విషయంపై చర్చలు జరిపారు. జూనియర్ ఉద్యోగులను ఉద్యోగాల్లో కొనసాగిస్తూ సీనియర్ ఉద్యోగులను రిట్రెంచి చేయడం పారిశ్రామిక వివాదచట్టానికే వ్యతిరేకమని శ్రీ అలీఫుద్దీన్ ఇంజనీరుకు తెలియచేశారు.

రిట్రెంచిమెంటును రద్దుచేసి, సీనియారిటీ లిస్టును పరిశీలించవలసిందిగా ఇంజనీరు ఆదేశాలు యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇరు వర్గాల మధ్య ఘర్షణలో ఒకరిమృతి

ఖమ్మం, ఆగస్టు 7

ఇక్కడకు దగ్గరలోవున్న తెల్లదేవరపల్లి గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మృతిచెందాడు.

ఈ దురదృష్టవశాత్తు జె. చంద్రయ్య అనే వ్యక్తి కాంగ్రెసు నాయకుడని తెలుస్తున్నది.

తూర్పుపాకిస్తాన్‌లో వరద బీభత్సం

80 లక్షల మంది గురి: రు. 110 కోట్ల నష్టం

ఢాకా, ఆగస్టు 8

తూర్పు పాకిస్తాన్‌లోని ఆరు జిల్లాలలో 80 లక్షలమంది వరదలకు గురైనారని, పాకిస్తాన్ కమ్యూనికేషన్ల మంత్రి వహీద్ చౌదరి నేడు తెలియచేశారు.

25,000 కి. మీటర్లరోడ్లు వరదనీటి పూర్తిగా నాశనమైనదని ఆయన తెలియ చేశారు. నష్టం 110.5 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేశారు.

ఢాకా, ఫరీద్‌పూర్, ఫర్ఖామైమన్‌సింగ్, రంగపూర్, బంగర్ జిల్లాలు బాగా దెబ్బతిన్నవని ఆయన తెలియచేశారు.

యాహ్యాఖాన్ ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నవి. వరద పరిస్థితులను మంత్రి వర్గం నాలుగు గంటలపాటు పర్యించింది.

తూర్పు పాకిస్తాన్‌ను వరద బాధిత ప్రాంతంగా ప్రకటించడమని కొన్ని వందల మంది విద్యార్థులు యాహ్యాఖాన్‌ను కోరారు.

గంగా, పద్మా, మేఘనా నదుల నీటిమట్టం యింకా 6 అంగుళాలు పెరగటంతో ఢాకా, నారాయణ్‌గంజ్, పరిసర ప్రాంతాలలో వున్న లోతు నర్సిక్రమలకు ప్రమాదం ముంచుకొచ్చింది.

ఢాకా, నారాయణ్‌గంజ్‌ల మధ్య రైళ్లను నిలిపివేశారు.

తూర్పు పాకిస్తాను ఉత్తర జిల్లాలో పరిస్థితి మెరుగౌతున్నట్లు తెలియవచ్చింది.

కొన్ని వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలద్వారా ఆహారాన్ని సప్లయి చేస్తున్నారు.

మైసూర్-మహారాష్ట్ర సరిహద్దు వివాదం

శ్రీ హనుమంతయ్య వివరణ

మైసూరు, ఆగస్టు 8

మైసూర్, మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై కన్నడ ప్రజలకు ప్రధాని అన్యాయం చేయరని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హనుమంతయ్య నేడు చెప్పారు.

కొల్హాపూర్ వద్ద ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రధాని హామీ యిచ్చిన తరువాతకూడా ఆమెను నిందించటం భావ్యం కాదు అని అన్నారు.

సరిహద్దు వివాదాన్ని రెండు దేశాలమధ్య యుద్ధంలాగా భావించటం బాధాకరమైన విషయమని ఆయన చెప్పారు.

కేవేసి, మహారాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ఆందోళన ఉద్ధతులను అవలంబించటం దురదృష్టకరమని ఆయన అన్నారు.

శ్రీ కె.యల్.మహేంద్ర అభినందన సభ

హైదరాబాద్, ఆగస్టు 7

శ్రీ కె. యల్. మహేంద్ర జ్ఞానమండలికి ఇటీవల ఎన్నికైన సందర్భంగా ఆయనను అభినందించే నిమిత్తం భారతీయ సెంట్రల్ మెకానికల్ యూనిట్ కార్మికులు సభను ఏర్పాటుచేశారు. సభకు శ్రీమహేంద్ర మాట్లాడుతూ శ్రమశక్తిని అనంతశక్తిని, డిమాండ్లను వ్యక్తీకరించటానికి జ్ఞానమండలిని, జ్ఞానసభను వేదికగా వుపయోగించుకోవటంతోపాటు, కార్మికులపరిస్థితులను మెరుగు పరచటానికి ప్రజాపోరాటాలు అవసరమని ఉద్ఘాటించారు.

దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న కీలక పోరాటాలలో ప్రస్తుత పారిశ్రామిక సమ్మెకూడా ఒకటని. శ్రమశక్తిలందరూ ఈ పోరాటంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సభకు శ్రీ అమ్మంకోరామ్ అధ్యక్షత వహించారు.

ఆర్థిక కార్పొరేషన్‌కు నూతన దరఖాస్తులు

హైదరాబాదు, ఆగస్టు 7

వరుసగా రెండుసార్లు తుపాన్లు సంభవించడం, తెలంగాణా ఆందోళన దృష్ట్యా గత సంవత్సరం పారిశ్రామిక వేత్తలనుండి ఆర్థిక సహాయంకోసం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కార్పొరేషన్‌కు ఎలాంటి కొత్త దరఖాస్తులు రాలేదని కార్పొరేషన్ ప్రకటించిన వార్తకు వివేదికద్వారా తెలియస్తున్నది.

క్రితంలో కొంత మందికి రుణాలు మంజూరు చేయటం జరిగిందని, వారు కూడా ఆ రుణాలను తీసుకోలేదని తెలియస్తున్నది.

"సత్వరమే పోషణిస్తు విధానాలు అమలు"

శ్రీ కె. ఆర్. గణేష్ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 9

దేశప్రజలు దీర్ఘకాలం వేచియుండే ఓపిక కోల్పోయారని, అందుచేత ప్రభుత్వ సోషలిస్టు విధానాలను త్వరితగతిన అమలు పరచాలని కేంద్ర ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నేడిక్కడ తెలియజేశారు.

పోషణిస్టు కాంగ్రెస్‌మెన్ కన్‌వెన్షన్ తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సందర్భంగా ప్రధాన అతిథిగా శ్రీ గణేశ్ మాట్లాడుతూ పైవిధంగా తెలియచేశారు. సామాజిక మార్పులకు అనుగుణంగా పార్టీని సంస్కరించవలసివున్నదని. ఆ విధంగా జరగనట్లయితే పార్టీ తన అస్తిత్వాన్నే కోల్పోతుందని ఆయన అన్నారు.

భూ ఆక్రమణలపై ఉభయ సభలలో చర్చకు డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

దేశమంతటా కమ్యూనిస్టుపార్టీ, తదితర పార్టీలు ప్రారంభించిన భూ ఆక్రమణల పోరాటంపై చర్చించాల్సిందిగా పార్లమెంటు ఉభయ సభలలోను నేడు వివిధ పక్షాల సభ్యులు డిమాండ్ చేశారు.

పార్లమెంటు ఉభయ సభలలోను వచ్చే వారం సభా కార్యక్రమాలను ప్రకటించిన వెంటనే పై డిమాండ్ చేయబడింది.

లోక్‌సభలో కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ విఠల్ మిశ్రా, రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా యీ డిమాండ్‌ను లేవనెత్తారు.

శ్రీ భూపేష్ డిమాండ్‌ను శ్రీ మోహన్ ధారియా ప్రభృతులు బలపర్చారు.

లిమాయే అరెస్టు

(1వ పేజీ తరువాయి)

యస్. యస్. పి. సహాయ కార్యదర్శి శ్రీ రామశంకర్ కౌశిక్, భూ ఆక్రమణ ఉద్యమ ఆర్గనైజర్ శ్రీ మధుకర సింగ్‌లు ఖండించారు.

పి.యస్.పి, యస్.యస్.పి, కార్యకర్తల అరెస్టు

పూనా, ఆగస్టు 9

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ సతీమణి శ్రీమతి వేణుబాయి చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి వత్సలా నాయక్‌ల క్షేత్రాలలో ప్రవేశించేందుకు ప్రయత్నించిన 78 మందిని నేడిక్కడ అరెస్టు చేశారు.

యస్. యస్. పి నాయకులు శ్రీ బాపు కాల్దాతే నాయకత్వాన 42 మంది సత్యాగ్రహులు, ఇక్కడికి 48 కిలో మీటర్ల దూరంలో యవాత్ వద్ద గల శ్రీమతి నాయక్ క్షేత్రాన్ని, మిరజాపాడు పి.యస్.పి. నాయకులు శ్రీ శ్యామ్‌రావ్ నాయకత్వాన ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలో పురిరికండం వద్ద గల శ్రీమతి చవాన్ క్షేత్రాన్ని ఆక్రమించుకొనటానికి ప్రయత్నించారు.

రెండు క్షేత్రాలవద్ద ఉక్కు కిరస్త్రాణాలు ధరించిన పోలీసులుకాపలా పెట్టారు. పరిస్థితి ప్రశాంతంగా వున్నదని పోలీసులు తెలియచేశారు.

రెండు పార్టీల నాయకత్వాన నేటినుండి ప్రారంభమైన భూ ఆక్రమణ ఉద్యమంలో భాగంగా, ఈ సత్యాగ్రహం జరిగింది.

త్రైలోక్యనాథ్

(1వ పేజీ తరువాయి)

ఒక గొప్ప విప్లవయోధుడని, ఆయన త్యాగ జీవితం రాబోయే తరాలవారికి ప్రోత్సాహ ప్రేరణలను కలిగిస్తుందని తాము విశ్వసిస్తున్నట్లు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు సంతాప సందేశాన్ని పంపారు.

శ్రీ త్రైలోక్యనాథ్ మృతి పాకిస్తాన్‌కు భారత్‌కూ తీరని లోటుఅని జనసంఘ్ నాయకులు శ్రీ అటల్‌రాజ్ వాజ్‌పాయ్ తమ సంతాప సందేశాన్ని పంపారు.

జీవిత సంగ్రహం

శ్రీ త్రైలోక్య తూర్పు పాకిస్తాన్‌లోని మైమనసింగ్ ప్రాంతంలో జన్మించారు. హజారాలో చదువుకునే రోజుల్లోనే ఆయన హృదయంలో 'దేశభక్తి' చోటు చేసుకుంది. బాల్యంలోనే ఆయన భారతదేశ స్వాతంత్ర్యాన్ని గూర్చి కలలు కనేవారు.

అయితే శ్రీ త్రైలోక్య కేవలం స్వాప్నికుడేకాదు; అంటే అనుశీలన్ పార్టీ అని ఒక విప్లవ పార్టీలో ఆయన చేరారు. సాయుధ పోరాటంద్వారా మాత్రమే భారతదేశ స్వాతంత్ర్యం వస్తుందని 'అనుశీలన్ పార్టీ' వాదిస్తున్న రోజులవి.

బ్రిటిష్ భద్రతా చర్యకి వ్యతిరేకంగా యుద్ధం చేయడానికి ప్రయత్నించాడన్న నేరంపై 1914 లో ఆయనకు 10 ఏళ్ళ కారాగార శిక్ష విధించారు.

1924 లో విడుదల అయిన వెంటనే ఆయనను మళ్ళీ నిర్బంధించారు. 1928 లో కూడా ఆయనకు కారాగార శిక్ష అనుభవించారు.

1930-33 మధ్య 6 సంవత్సరాల పాటు రాజకీయ ఖైదీగా నిర్బంధింపబడినారు. ఆ తర్వాత 1939 నుండి 1946 దాకా జైలు శిక్ష అనుభవించారు. శ్రీ త్రైలోక్యనాథ్ భద్రవర్తి ఇలా మొత్తం 30 ఏళ్ళ పాటు కారాగార శిక్షను గడ్పారు.

దేశభక్తి, అసమాన ధైర్య సాహసాలే, ఆత్మత్యాగానికి, ఆదర్శ ప్రాయంగా శ్రీ త్రైలోక్య తమజీవితాన్ని సాగించారని పార్టీ నాయకులు నిష్ఠాతమైన నివాళులు అర్పించారు. కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా తమసంతాప సందేశాన్నిపంపారు.

శ్రీ త్రైలోక్య మూర్తీభవించిన విప్లవయోధుడని, ఆయన మరణవార్త విని తాము దిగ్భ్రాంతులమయ్యామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

విప్లవమే ఆయన జీవిత సందేశమని విప్లవయోధుడుగా జీవించి, విప్లవయోధుడుగానే మరణించిన ధన్యజీవి ఆయన అని ఆర్. ఎస్. పి. ప్రధానకార్యదర్శి శ్రీ ఎబిడి చౌరా తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్యానంతరము కూడా హిందూ - ముస్లిం ఐక్యత కోసం కృషి చేసిన వ్యక్తి ఆయన అని ఎండికేపి నాయకులు శ్రీ అబ్దుల్ అలీఖాన్ తమ సంతాప సందేశాన్ని పంపారు.

నిన్నటి కార్యక్రమం మేరకు, శ్రీ త్రైలోక్య ఇచ్చాపురి ఉదయం కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ త్రిగుణసేన్‌ను కలవవలసివుంది. తమను నేడు కలవమని, శ్రీ త్రైలోక్య తనను నిన్నరాత్రి కలుసుకున్నారని, ఆయన ఆకస్మిక మరణంపట్ల తామెంతో విచారిస్తున్నామని డాక్టరు సేన్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ త్రైలోక్యనాథ భద్రవర్తి దేశప్రజల హృదయాల్లో శాశ్వతంగా చోటు చేసుకున్నారని పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ త్రైలోక్యనాథ భద్రవర్తి దేశప్రజల హృదయాల్లో శాశ్వతంగా చోటు చేసుకున్నారని పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

రేపు ఉదయం కలకత్తాలోని బర్నింగ్ ఘాట్ ప్రాంతంలో ఆయన భౌతిక దేహానికి అంత్యక్రియలు జరుపుతారు.

ప్రజలు తమ అంతిమ శ్రద్ధాంజలి సమర్పించే నిమిత్తం, శ్రీ త్రైలోక్య భౌతిక దేహాన్ని నేటిరాత్రి అంతా కలకత్తాలోని దేశ ప్రియ పార్కులో ఉంచుతారు.

అంత్యక్రియలు రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయి.

పార్లమెంటేరియన్ల సదస్సు వాయిదా

మతతత్వానికి వ్యతిరేకంగా నిన్న ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించిన పార్లమెంటేరియన్ల సదస్సును, శ్రీ త్రైలోక్యనాథ భద్రవర్తి మృతివల్ల గౌరవసూచకంగా నేడు వాయిదా వేశారు.

విప్లవయోధుని మృతివల్ల గాఢసంతాపాన్ని వ్యక్తంచేస్తూ పార్లమెంటేరియన్ల సదస్సు నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

ఆ ఖరు చర్య

తమ జీవితచరిత్ర గ్రంథ రచనకు సంబంధించి, నిన్న ఒక ప్రచురణ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని ఒప్పందం వ్రాయాలపై ఆయన సంతకం చేశారు. అదేఆయన జీవితంలో ఆఖరు చర్య.

ఢిల్లీలోని పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్‌తో చేసుకున్న ఒప్పంద పత్రంలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా ఆ పబ్లిషింగ్ హౌస్ తరపున సంతకం చేశారు.

శ్రద్ధాంజలి

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ తరపున విప్లవయోధుడు శ్రీ త్రైలోక్యనాథ్ భౌతికకాయంపై పుష్పమాల వుంచి శ్రద్ధాంజలి సమర్పించారు.

కాంగ్రెస్‌పార్టీ తరపున కాంగ్రెస్ అధ్యక్షులు, కేంద్ర రక్షణశాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఆయన భౌతికకాయంపై పూలమాల వుంచారు. ఆయన ఆ సందర్భంలో 'శ్రీ త్రైలోక్య గొప్ప విప్లవయోధుడు, ఆయన స్వాతంత్ర్య సమరంలో వీరోచితంగా పాల్గొన్న గొప్ప స్వాతంత్ర్య విపాసి" అని ప్రకటించారు.

కలకత్తాలో అంత్యక్రియలు

శ్రీ త్రైలోక్యనాథ భద్రవర్తి మరణవార్త విగానే కలకత్తా పట్టణ మంతటా విషాదచ్ఛాయలు అలముకున్నాయి. పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాల నాయకులు విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులు, సంఘసేవకులు ఆయన మృతివల్ల గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పార్లమెంటేరియన్ల సదస్సు వాయిదా

మతతత్వానికి వ్యతిరేకంగా నిన్న ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించిన పార్లమెంటేరియన్ల సదస్సును, శ్రీ త్రైలోక్యనాథ భద్రవర్తి మృతివల్ల గౌరవసూచకంగా నేడు వాయిదా వేశారు.

విప్లవయోధుని మృతివల్ల గాఢసంతాపాన్ని వ

విశాఖజిల్లాలో భూ ఆక్రమణ పోరాటంపై విస్తృత ప్రచారం

జిల్లా అంతటా ప్రజానీకంలో పెద్ద సంచలనం: దళాల ఏర్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, ఆగస్టు 9

విశాఖజిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయాల ననుసరించి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో భూ పోరాట ప్రాధాన్యతను వివరిస్తూ పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం సాగుతున్నది.

ఈ సందర్భంగా జూలై 26 వ తేదీన భీమునిపట్నం తాలూకా చిట్టివలసలో బహిరంగ సభ జరిగింది. సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయకుమార్ భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు.

కృష్ణదేవిపేట ప్రాంతంలో ప్రచార దళాల ఏర్పాటు

నర్సీపట్నం తాలూకా కృష్ణదేవిపేటలో ఆ ప్రాంత కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశానికి సుమారు 25 గ్రామాల నుండి ప్రతినిధులు వచ్చారు. సమావేశానికి శ్రీ గౌరినాయుడు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ వై. విజయకుమార్, భారత కమ్యూనిస్టుపార్టి జాతీయ సమితి సభ్యులను, భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు, గిరిజన నాయకులు శ్రీ మేకా సూరిబాబు స్థానిక భూ సమస్యలను, రైతాంగం ఎదుర్కొంటున్న చిక్కులను వివరించారు.

కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న భూపోరాటాన్ని గురించి సందేశాన్ని ఆ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు అందేందుకు వీలుగా కమ్యూనిస్టుపార్టీ సభ్యులను, సానుభూతిపరులను, 5 దళాలుగా విభజించి ప్రచార కార్యక్రమాన్ని నిర్ణయించుకున్నారు. స్థానిక యువజన సంఘ నాయకత్వాన మరో దళం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టేందుకు సన్నద్ధతను ప్రకటించింది.

నర్సీపట్నంలో సమావేశం

నర్సీపట్నంలో ఆగస్టు 2 న ఆ ప్రాంత కమ్యూనిస్టుపార్టి సభ్యుల, సానుభూతి పరుల సమావేశానికి సుమారు 50 మంది హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయకుమార్ జాతీయ సమితి నిర్ణయాలను, భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. నారాయణమూర్తి తొలుత సమావేశ ఉద్దేశాన్ని వివరించారు.

నర్సీపట్నం తాలూకాలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నాలుగుదళాలను ఏర్పాటుచేశారు.

గిరిజన ప్రాంతంలో ప్రచారం

కశింకోట, గరవాలెం, ముంగర్లపాలెం మొదలైన గిరిజనగ్రామాలలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ మేకా సూరిబాబు నిర్వహించి భూ ఆక్రమణ పోరాటాన్ని గూర్చి వివరించారు.

చింతపల్లిలో

చింతపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టి సభ్యుల, సానుభూతి పరుల సమావేశం ఈ నెల 4 న చింతపల్లిలో శ్రీ వీరన్నపడాల్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గిరిజన నాయకుడు, శ్రీ మేకా సూరిబాబు జాతీయ సమితి నిర్ణయాలను, భూ పోరాట ప్రాధాన్యతను వివరించారు. 5 ప్రచార దళాలను ఏర్పాటు చేశారు. సమావేశానికి సుమారు 15 గ్రామాలనుండి 55 మంది హాజరయ్యారు.

విశాఖ తాలూకాలో

విశాఖ తాలూకాకమ్యూనిస్టుపార్టి సభ్యుల, సానుభూతిపరుల విస్తృతసమావేశం ఈ నెల 5 వ తేదీన విశాఖపట్నంలో జరిగింది. సమావేశంలో జాతీయసమితినిర్ణయాలను, దేశరాజకీయపరిస్థితులను, భూ పోరాట ప్రాధాన్యతను రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. విజయకుమార్ వివరించారు. ఆగస్టు 10 న ప్రదర్శనను జయప్రదం చేసేందుకు నిర్ణయాలు గైకొన్నారు.

భూపోరాటంపట్ల ప్రజలఆసక్తి

భారత కమ్యూనిస్టుపార్టి నిర్వహిస్తున్న భూపోరాటంపట్ల పేద ప్రజల రైతాంగం, అందునా గిరిజన ప్రాంతంలోని రైతాంగం అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. భూపోరాటాన్ని గురించి చూచాయగా విన్న రైతాంగం కమ్యూనిస్టు నాయకులవద్దకు వచ్చి తమ తమ ప్రాంతాలకు వచ్చి నాయకత్వం వహించవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. పోరాటానికి తామంతా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తున్నారు.

శీతఖండిలో మొఖాసాదారులోంగుబాటు

శీతఖండి మొఖాసాదారు గిరిజన రైతులను వేధింపులు చేయించేందుకు అన్ని విధాల ప్రయత్నించి, విసుగెత్తి చివరకు రాజీకి దిగాడు.

శీతఖండి మొఖాసాలో 240 ఎకరాలకు చాల కాలంగా గిరిజన రైతాంగం సాగుచేసుకుంటున్నారు. వీరిని బేదఖల్ చేయించేందుకు గత 20 సంవత్సరాలుగా మొఖాసాదారు అనేక ప్రయత్నాలుసాగించాడు ఈ వివాదం కోర్టులలో ఇంకా తేలలేదు. అనేక క్రిమినల్ కేసులు పెట్టబడినాయి. ఒక ఖూనీ కూడా జరిగింది. కొంతమంది రైతులు తైళ్ళ పాలయ్యారు. అయినా రైతాంగం భూములను వదలిపెట్టలేదు

గత సంవత్సరం నుండి కమ్యూనిస్టు నాయకులు శ్రీ మేకా సూరిబాబు నాయకత్వాన రైతాంగం పోరాటం కొనసాగిస్తున్నది. పరిస్థితులు గత్యంతరం లేక మొఖాసాదారు రాజీకివచ్చి మూడింట రెండువంతులభూమిని రైతాంగానికి వర్తాది కౌలాలో వస్త్రగించేందుకు అంగీకరించాడు.

కొమ్మిక మొఖాసాలో పోరాటం

కొమ్మిక మొఖాసాలో సుమారు 2 వేల ఎకరాలకు చాలకాలంగా గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆ ప్రాంతం సర్వే జరిగింది. కమ్యూనిస్టుపార్టి, రైతునంఘం నాయకత్వాన సుమారు 250 కుటుంబాల రైతులు 1800 ఎకరాలకు పట్టాలు పొందారు. ఐతే కొంతమంది సర్వే అధికారులు, రిపోర్టు అధికారులుంచాలుతిని 30 కుటుంబాల గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా, మైదాన ప్రాంతంవారికి పట్టాలు ఇచ్చారు. కమ్యూనిస్టుపార్టి నాయకత్వాన ఆ 30 కుటుంబాల గిరిజనులు భూములను వదలిపెట్టకుండా పోరాటం సాగిస్తున్నారు. మైదాన ప్రాంతంనుండి వచ్చిన వారు పోలీసుల మద్దతుతో గిరిజన రైతాంగాన్ని బేదఖలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాని గిరిజన రైతాంగం కమ్యూనిస్టుపార్టి అండదండలతో భూమిని అంటిపెట్టుకొని ఉన్నది.

కమ్యూనిస్టుపార్టి నిర్వహిస్తున్న భూపోరాటం భారంగా అన్యాయంగా ఇవ్వబడిన పట్టాలు రద్దుచేయించి, తమ చేతి పట్టాలు పొందేందుకు గిరిజన రైతాంగం సమాయత్తమౌతున్నది.

పట్టాలు పొందిన గిరిజన రైతాంగం నుండి ప్రభుత్వం అక్రమంగా అధికశిస్తులను వసూళ్ళు చేయకలపెట్టింది. ఇందును వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టి నాయకత్వాన గిరిజన రైతాంగం పోరాటం సాగిస్తున్నది. ఇంతవరకు ఒక్కరైతు కూడా అక్రమంగా విధించిన శిస్తులను చెల్లించలేదు.

ఎమ్మెడ్డి రైతాంగం కమ్యూనిస్టుపార్టి నాయకత్వాన పోరాటం కొనసాగిస్తున్నది. ఇక్కడ చాలకాలంగా సాగుచేసుకొన్న గిరిజన రైతాంగాన్ని భూములనుండి వెళ్ళగొట్టేందుకు భూస్వాములు యత్నిస్తున్నారు. ఈ భూస్వాములు అటవీశాఖవారి (శ్రీ సాగి సూర్యనారాయణరాజు ఇందువలన. గిరిజన రైతాంగం ఎన్నోకష్టాలు ఎదుర్కొంటూనూ వలసలుపోకుండా కమ్యూనిస్టుపార్టినాయకత్వాన పోరాటం కొనసాగిస్తున్నది. ఈరెండుచోట్ల కమ్యూనిస్టుపార్టి నిర్వహించే భూపోరాటంలో భాగంగా పట్టాలు పొందేందుకు ఆందోళన సాగిస్తున్నారు.

తాండవ రిజర్వాయర్ రైతుల సమస్య

తాండవ ప్రాజెక్టునిర్మాణ సందర్భంగా 14 గ్రామాలు ముంపుకు గురౌతాయి. అక్కడ వున్న రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తున్నది. ఆ రైతులకు భూవసతి చూపించాలని నష్టపరిహారం చెల్లించి తమంతమ్మాతాన సమస్య పరిష్కారం కాదని కమ్యూనిస్టుపార్టి భావిస్తున్నది. యువజన కార్యకర్తలు ఆ గ్రామాలకి వెళ్ళి భూవసతి చూపించాలని రైతులకు ఉద్బోధిస్తూ కమ్యూనిస్టుపార్టి నిర్వహించే భూపోరాటంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతర్లంలో భూ ఆక్రమణకు రైతుల సన్నద్ధత

చింతపల్లి సమీపంలోని అంతర్లంవద్ద సాగు చేసుకుంటున్న భూమి నుండి రైతులను వెళ్ళగొట్టే ప్రభుత్వం డైరీ ఫారమ్ పెట్టింది. ఈ డైరీ ఫారమ్ పేరుతో వెయ్యి ఎకరాలను ఆక్రమించి కూర్చున్నారు. డైరీ ఫారమ్‌ను అభివృద్ధి చేయా అంటే అదీలేదు బంజర్లుగా పెట్టి కూర్చున్నారు. కమ్యూనిస్టుపార్టి నాయకత్వం వహిస్తే తిరిగి తమ భూములు ఆక్రమించుకునేందుకు అక్కడి రైతాంగం సంసిద్ధతను ప్రకటిస్తున్నది.

సర్వే సెటిల్‌మెంటులో అవ్యవస్థలు

చింతపల్లి ఏర్కాలో ప్రస్తుతంసర్వేజరుగుతున్నది. సర్వే జరిపి సాగులోవున్నభూములకు రైతుల పేరిట పట్టాలు ఇవ్వవలసివున్నది. కాని ముఖాదారుల నుండి లంచాలు పుచ్చుకొన్న సర్వే అధికారులు తమకు ఇష్టమొచ్చిన రీతిగా పట్టాలిస్తున్నారు.

యలమంచిలిలో సమావేశం

యలమంచిలిలో ఆగస్టు 1 న తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం జరిగింది. భూ పోరాటానికి తాలూకాలో గల అవకాశాలను గురించి పరిశీలించారు.

పెద్దపల్లి తాలూకాలో

కరీంనగర్, ఆగస్టు 9

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకాలో రెండు ప్రాంతాల్లో 500 ఎకరాల బంజరు ఆక్రమణచేయాలని తాలూకా కమ్యూనిస్టు పార్టి సభ్యుల జనవరిబాడి సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం జూలై నెల 15 వ తేదీన జరిగింది. జిల్లా సమితికార్యదర్శి శ్రీ వెంకట నారాయణ, భూపతి వెంకటస్వామయ్య వివరించారు.

పిఠాపురం తాలూకా మాధవపురం కాలువ చెర్వు సాగుదార్లు ఆక్రమించినభూమిని సాగు చేయకుండా అధికారులు పోలీసుబందోబస్తుతో అడ్డంకులు కల్పిస్తూ 80మందిమీద అక్రమ కేసులు బనాయించారు. ఆయా కేసులను ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించుకొని సాగుదార్లకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఎన్ని అడ్డంకులు వచ్చినా మాధవపురం కాలువ చెర్వులో సాగు కొనసాగించాలని, ఆ కార్యక్రమానికి శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి నాయకత్వం వహించాలని, కాకినాడ, పిఠాపురం తాలూకాల్లోని జిల్లాసమితి సభ్యులు కూడా ఈ ఉద్యమంలో దాన్యత వహించాలని తీర్మానించారు.

సైకిల్ ప్రదర్శన

పిఠాపురం, ఆగస్టు 8

భూ ఆక్రమణ పోరాటాన్ని బలపర్చుతూ తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకా ఉప్పాడ కొత్తపల్లి గ్రామ కమ్యూనిస్టుగా రైతు, చేనేత, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన సైకిల్ ర్యాలీ ఆగస్టు 2వ తేదీ జరుపబడింది.

సుమారు 50 సైకిళ్ళపై 100 మంది ఎర్రజెండాలతో ఉత్సాహ, కొత్తపల్లి, కొండెవరం గ్రామాలలో ప్రదర్శన చేశారు.

రాత్రి 9 గంటలకు కొత్తపల్లిలో శ్రీ రావు రంగనాయకులు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మొగిలి సూర్యారావు ప్రసంగించారు.

గోవృష్ణత్యాగనిరతి

నెల్లూరు, ఆగస్టు 8

నెల్లూరుజిల్లాకు చెందిన శ్రీ వి. గోపీకృష్ణ ఈనెల 3వ తేదీన మద్రాసు జనరల్ ఆస్పత్రి బ్లడ్ బ్యాంకులో 37 వ మారు రక్తదానం చేశాడు.

పురోగమించే భూ పోరాటం

(4 వ పేజీ తరువాయి)

రైతులు, వ్యవసాయ కార్మికుల క్రియాశీల భావాలను ప్రతిబింబిస్తోంది.

భూ పోరాటం కొనసాగుతూనే వుంటుంది.

ఈ భూపోరాటం యీ సీజన్‌లోనో, యీ సంవత్సరంలోనో అగిపోయేదికాదు. ప్రతి సంవత్సరం వ్యవసాయ కమతంలో ప్రభుత్వ భూములను భూమిలేని పేదరైతాంగానికి పంచిపెట్టే వరకు, పట్టుదలతో భూస్వాములు అక్రమించిన అదివాసీ ప్రజల భూములు తిరిగి వారికి సంక్రమించేవరకు, అభ్యుదయకరమైన భూకమతాల గరిష్టపరిమితిని ప్రవేశపెట్టి వ్యవసాయ కార్మికులకు, పేదరైతాంగానికి మిగులు భూములు పంచిపెట్టేవరకు యీ పోరాటం కొనసాగుతూనే వుంటుంది.

ఈ మహత్తర కర్తవ్య నిర్వహణను కమ్యూనిస్టుపార్టి ఒక్కటే పూర్తిచేయలేదు. దక్కనిస్థితిలోకి వ్యవసాయ కార్మికులను, పేదరైతాంగాన్ని సమీకరించేందుకు, ఉద్యోగ గ్రామీణ ప్రాంతాల్లోని అభివృద్ధి నిరోధక మౌస్వామ్య వ్యవస్థను కూల్చేందు, విప్లవ శక్తులు నెలకొనేందుకు మార్గాన్ని సుగమం చేసేందుకు అన్ని అతివాద, ప్రజాస్వామిక పార్టీలు దక్కనుపరచవలసిన అవసరం వుంది. కాని మధ్యవర్తిత్వపు యిరుకు అతివాద, ప్రజాస్వామికపార్టీలు ఉద్యోగంలో వమునిండడం లేదు, కాని తమ శక్తియుక్తులను అంతరంగిక పోరాటాల్లో వృధాచేస్తున్నాయి. అందుచేతనే మన్నుకు పోరాటాల్లో మనక శక్తియుక్తులను వృధా చేయకుండా భారత కమ్యూనిస్టు పార్టి, అఖిల భారత కిసాన్‌సభ, డి. వై. ఎం. యు లతో కలసి యీ అఖిల భారత కమ్యూనిస్టుపార్టి ఆశిస్తోంది.

మార్క్సిస్టుల గూండా చర్యలు

ఖమ్మం తాలూకా రామన్నపేటలో

ఖమ్మం, ఆగస్టు 9

ఖమ్మం తాలూకా రామన్నపేట గ్రామంలో మార్క్సిస్టు పార్టీ పేరుచెప్పుకునే భూస్వాములు గూండాలను ప్రోగుచేసి ఆ గ్రామంలో వారు చేసే రాక్షసకృత్యాలు రోజు రోజుకూ మితిమీరుతున్నవి. వారికి వ్యతిరేకంగా వున్నవారినిహింసించడం, సాంఘిక బహిష్కరణ గావించడంలాంటి చర్యలతోపాటుగా దారి దోపిడిలాంటి అనేక అకృత్యాలెన్ని గావించినప్పటికీ ఆగ్రామంలో శాంతి భద్రతలపేరిట మకాంవేసివున్న పోలీసులు కూడా వారి చర్యలను అణచలేక పోవడం మూలాన సామాన్యప్రజలకు భద్రత లేకుండా పోయింది.

ఆ గ్రామంలో వారి నిరంకుశ చర్యలకు తట్టుకోలేని ప్రజేశులానాయనే విడుపేద ఖమ్మం పట్టణానికి వలస వచ్చి ఇప్పుడు బురహాన్ పురం ప్రజల శరణుజొచ్చి కుట్టు మిషన్ పెట్టుకొని పొట్టపోసుకుంటున్నాడు. ఇతని మన్ను గేదెను గడ్డిపోసం ఆ గ్రామంలో శ్రీ బోజెర్ల సత్యనారాయణ గారి వి దాన మామిడి తోటలో మేపుతుండగా ఆ గ్రామం వెళ్ళగానే పివు మాను వ్యతిరేకంగా వున్న సత్యనారాయణ వద్ద గడ్డి ఎందుకు అడుక్కున్నావురా అని శ్రీ జానీసాహెబ్‌ను పట్టుకొని విపరీతంగా దాడిచేశారు.

అంతేకాక కిరాయికుటాడిన బండివారిని కూడా బెదిరించి బండిని విరగొట్టాలని చూచినప్పటికి వారు ఎలాగో తప్పించుకొని బయట పడ్డారు.

తనను అన్యాయంగా హింసించి, దండనకి గురిచేసినవారి శ్రీ జానీసాహెబ్ ఖమ్మం రూరల్ పోలీసుస్టేషనలో దరఖాస్తు యిచ్చాడు. తనను ఆ గ్రామ భూస్వాములు, వారి గూండాలైన చెమ్మచుట్ల గోపయ్య, నూకారపు సీతారామయ్య, బండి వెంకటేశ్వర్లు, తాటికొండ సుబ్బయ్య, వెంకటేశ్వర్లు మొదలైనవారు హింసించారని దరఖాస్తులో తమకు పోలీసులకు తెలిపాడు.

దెబ్బలు తగిలిన శ్రీ శేఖ జానీసాహెబును పోలీసులు అస్పత్రికి పంపించి తగు దర్యాప్తు జరుపుకున్నారు. జానీసాహెబ్‌పై జరిగిన యీ అత్యాచారాన్ని బురహాన్‌పురం ప్రజలంతా గర్హిస్తూ అనేకమంది ప్రజలు ఆయన్ను పరామర్శించారు. గూండాల దెబ్బలవల్ల ఆయన వల్లంతా వాచిపోయింది. లేవలేని స్థితిలో వున్నాడు.

శృంగవృక్షంవద్ద బస్సు ప్రమాదం

భీమవరం, ఆగస్టు 9

భీమవరం తాలూకా శృంగవృక్షం గ్రామంలో ఆర్. టి. సి. బస్సు క్రింపడి ఒక చిన్నపిల్ల, ఒక వ్యక్తి గాయపడ్డారు. పిల్లకు చిన్నపాటి దెబ్బలు తగిలాయి. వ్యక్తికి కాలు విరిగింది. భీమవరం ఆసుపత్రిలో చేర్చినారు. ఆర్. టి. సి. బస్సు డ్రైవర్ బస్సును తప్పుకొని వస్తుండగా చిన్న పిల్లతో సైకిల్ త్రొక్కుకు వస్తున్నవ్యక్తి వెనుక వైపు క్రింపడి గాయపడ్డాడు.

సామర్లకోట సమితి అధ్యక్షుని ఎన్నిక

పెద్దాపురం, ఆగస్టు 9

సామర్లకోట పంచాయతి ఎన్నికలు గత నెల 18 వ తేదీ గొడవలమధ్య వాయిదా పడినవి. ఆగస్టు 4 వ తేదీ తిరిగి ఎన్నికలు జరగాయి. స్థానిక ఎం. ఎల్. ఎ. ఓటుతో సమితిలో 54 మంది సభ్యులు గలరు.

గతంలో అధ్యక్షులుగా పని చేసిన శ్రీ వర్మరాయి సోమరాజు శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి మధ్య త్రిముఖ పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో ఓటర్లను ఉభయవర్గాలు చాల రోజులనుండి వారి వారి క్యాంపుల్లో వుంచినారు. వేలకొలది ఖర్చు చేశారు ఉద్రిక్తవాతావరణంఏర్పడినందున కలెక్టర్ 144 సెక్షన్ విధించి గట్టిబందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

కౌంటింగ్‌లో ఉభయవర్గాలు చెరిసమానపు సీట్లు లాగుకున్నారు. శ్రీ కృష్ణమూర్తి కౌంటింగ్‌లో ఓడిపోయినందున అతని వర్గీయులు శ్రీ చెరికాని వెంకటరావు. శ్రీ సోమరాజుతో అధ్యక్షులుగా పోటీచేశారు. శ్రీ సోమరాజుకు 31 ఓట్లు. చెరికాని వెంకటరావుకు 27 ఓట్లు వచ్చాయి. శ్రీ సోమరాజు అధ్యక్షులుగా ఎన్నికైనాడు.

సమితి ఉపాధ్యక్షులుగా శ్రీ రావు వెంకట కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

విజయపురి సమితి పోషల్ వెల్‌ఫేర్ స్టూడెంట్ టీచర్ల ఇక్కట్లు

విజయపురి, ఆగస్టు 8

నెల్లూరుజిల్లా విజయపురి సమితిలో పోషల్‌వెల్‌ఫేర్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పరిస్థితి చాలా అధ్వాన్నంగావుంది.

1970 సంవత్సరం మార్చినుండి జూన్ 5 తేదీవరకు జీతాలులేవు. ఉపాధ్యాయులకు నెలవారీ హక్కుకుండి రావుకుండే నెలవుమంజూరుచేయబడినా, ఆ కాలం జీతాలు చెల్లించబడలేదు. ఇదివరకు చేసినవారికి డి. ఎ. లు ముట్టడంలేదు.

ఇంక్రిమెంట్లు యివ్వడంలో ఆలస్యం జరుగుతూవుంది. యివ్వబడ్డ తర్వాత కూడా అరియర్స్ యివ్వడంలేదు.

సమితి ఉపాధ్యక్షులుగా శ్రీ రావు వెంకటకృష్ణారావు ఎక్కడ్రీవంగా ఎన్నికైనారు.

రేడియో

మంగళవారం ఆగస్టు 11

శక 1892 ★ శ్రావణ 20

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని, త్యాగరాజ కీర్తనలు, హిందీ భజనలు; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలంపనులు; 7.00 తె. వా: 7.15 పి. సుబ్రహ్మణ్యశాస్త్రి-వీణ; 7.45 సంగీతశకలం (జానియర్లకు) 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 యువభారతి 9.00 శిష్టు ప్రసార కృష్ణమూర్తిశాస్త్రి; 9.30 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 చిత్రరంగిణి; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి; శ్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 పసిడిపంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 విరామ సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 పి. సుబ్రహ్మణ్యశాస్త్రి-వీణ; 5.55 స్థానిక ప్రసకనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా; 6.15 పురాణ కాలక్షేపం (భారతమునుండి); 6.25 వ్యవసాయ దారులకు వార్తాప్రసారం; 6.30 కల్పలత; 7.00 తె. వా; 7.15 పంటసీమలు; 7.45 యువభారతి; 8.15 రేడియో న్యూస్ రీల్; 8.25 శిష్టు ప్రసార కృష్ణమూర్తిశాస్త్రి; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 హై. రిలే; 9.30 హరికథ; 10.30 అం. వా: 10.35 జన గణ మన. ప్రసారసమాప్తి.

హైద్రాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.25 వందేమాతరం; 6.30 భక్తిరంజని; 7.00 తె. వా: 7.15 పి. వలె; 7.45 సంకీర్తనం; 8.00 హిం. వా; 8.15 అం. వా: 8.30 యువభారతి; 9.00పి. వలె; 9.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 ప్రసారసమాప్తి.

12.20 హిందీ పాఠము; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, లలిత సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉ. వా: (హైదరాబాద్ - కడపలు మాత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7.00 తె. వా: 7.15 పద్యపఠనం; 7.30 లలితసంగీతం; 7.45 పి. వలె; 8.15 వరి ఉపయోగకరం; 8.30 మీరుకోరిన 8.45 హిం. వా. (కడప - విశాఖపట్టణాలు మాత్రము); 9.00 అం. వా: 9.15 భారత్ భారతి; 9.30 పి. వలె; 10.30 అం. వా; 10.35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు.

హైద్రాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 అం. వా: 6.45 సుగం సంగీత్; 7.00 విమలా వెంకట్‌రావ్ దేశపాండే, భజన్; 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 ఎల్. రాయన్న, క్లారినెట్; 2.10 ఉ. వా: 2.20 ఎల్. రాయన్న, క్లారినెట్; 2.30 స్త్రీల కార్యక్రమము (హిందీ); 3.00 ప్రసారసమాప్తి.

రాత్రి: 8.00 ప్రవచనం, (హిందీ); 8.15 రేడియోన్యూసరీల్; 8.25 ఎల్. రాయన్న, క్లారినెట్; 8.45 హిం. వా: 9.00 చిత్రగానం; 7.45 టి. కె, వెంకట్రామన్ - గాత్రం; 8.15 రేడియో న్యూసరీల్; 8.25 ఇతరప్రాంతసంగీతం; 8.35 ఈరోజు సార్లమెంటులో; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 స్పాట్‌లైట్; 9.30 పాశ్చాత్యసంగీతం; 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళవద్యని; 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి; 7.30 వాద్యసంగీతం; 8.00 హిం. వా. 8.15 అం; వా: 8.30 ప్రసారసమాప్తి.

211.3 (1420 కిలో సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 అం. వా: 1.40 వాద్యగోష్ఠి; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం. వా: 6.05 కార్యక్రమవివరణ; 6.15 వాద్య సంగీతం; 6.30 తెలుగు సాహిత్యాభివృద్ధి - ప్రసంగం; 7.00 తె. వా: 7.15 చిత్రగానం; 7.45 టి. కె, వెంకట్రామన్ - గాత్రం; 8.15 రేడియో న్యూసరీల్; 8.25 ఇతరప్రాంతసంగీతం; 8.35 ఈరోజు పార్లమెంటులో; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 స్పాట్‌లైట్; 9.30 పాశ్చాత్యసంగీతం; 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

వ్యవసాయదారుల కార్యక్రమం

ముందుచూపుగల రైతు

అగ్రిపెట్టెలో వరిక్షేత్రంనుండి వ్యవసాయ రంగంలోకి దూసుకు శ్రీ ఐ. ఏ. మాధవన్ నాయర్. ఓట్టపాలం (కేరళ)కో ఇవ్వు దరని వ్యవసాయ క్షేత్రం ఎన్నో కొంగొత్త విధానాలు, సాధనాలకు పుట్టిల్లు అయింది.

ఆయన పొలం రెండు గుట్టల నడుమ వున్నది. ఆ గుట్టలకు కలుపుతూ, పొగ్గుంలో, 18 మీటర్ల దిగువన నీరు పడేటట్టు పొరదాక, ఒక ఆనకట్టను నిర్మించాడు శ్రీ నాయర్. దీని దర్శనం అని అరడి పొలంలో సంవత్సరం పొడవునా నీరుంటుంది. (మొదటి చిత్రం చూడండి.)

—నవివర్మ

ఈ 230 మీటర్ల ఆనకట్టనిర్మాణానికి అయిన రూ. 25,000 ఖర్చు పెట్టాడు ఆ ఆనకట్ట వలన కలిగే లాభాలను బట్టి చూస్తే ఇదేమంత పెద్దపెట్టుబడి కాదంటాడాయన.

శ్రీ నాయర్ వ్యవసాయాన్ని పారిశ్రామిక దృష్టితో చూస్తాడు. వరిని గసుక రోజానాటి. రోజా కోయగలిగితే ఎన్నో వ్యవసాయ పరిశ్రమలు నెలకొల్పవచ్చు నన్నది అయన అభిప్రాయం. ఆయన ఇట్లా ఎకాదిపొడవునా వరిపైరు నాటడం, కోయడం చేస్తున్నాడు. ఎండు గడ్డి గుజ్జు కార్డ్బోర్డు, తవుడు నూనె కార్డ్బోర్డు. దీన్నుండి మిలువంటి పరిశ్రమలకు పోషణం లభిస్తుంది.

తెవాన్ ఐ. ఆర్. 8, కల్చర్ 28, ఐ. ఆర్, 160. ఏ. టి. బి. 8 ఇట్లా శ్రీ నాయర్ క్రొత్త రకా లన్నిటిని పెంచి చూశాడు. కాని, అన్నిటికన్నా తమప్రాంతానికి ఐ. ఆర్ 255వరి సరియైనదని అయన అభిప్రాయం. దీనికి హెక్టానుకు 45.57 కిలోల నత్రజని సరిపోతుంది. కలకలలాడే అయ్యి ఐ. ఆర్-255 పైరు (రెండవచిత్రం చూడండి. శ్రీనాయర్ వున్నాడు) ను చూసిన కేరళ రైతులూనూ నుండి 15 మెట్రిక్ విత్తనాలు తీసుకువెళ్ళారు. ఆయన వరి రకాల సంకరానికి కృషి చేస్తున్నారు.

"నాకు మొక్కలను గడితో కట్టలు కట్టండి పొలంలో నాకు తొమ్మిదిమంది పనివారు. వచనలో, ఒక పనిలం సాయంతో నాటడం మంచిది. నాకు పీకిన రోజునే నాటాలి. నీరు విరిచే పొలాల్లో నీరు నడవడానికి కాలవలు త్రవ్వాలి. (ఆయన దూగర్ డామ్ కింద ఇట్లాంటి ఎర్పాటుంది) రైతుల్లో ధాన్యం నూర్చుండి" అన్నది స్వానుభవంమీద శ్రీ నాయరిచ్చే సలహాలు. ఆయన పొలాన్ని చూసి ఒక అంతర్జాతీయ వరి నిపుణుడు ఇదొక చిన్న వరి పరిశోధనా క్షేత్రం! అన్నాడు!! [ఎస్. ఐ యు.]



ఐ.ఎన్.3924 జొన్నవంగడము

ఆహారపంటలలో వరి తరువాత జొన్న గాను, ఎండాకాలపు పంటగా (జనవరి 4 వ వారము నుండి ఎన్ అభిషుదాత) నీటి పారుదల క్రింద సేద్యము చేయవచ్చును. డెల్టా ప్రాంతాలలో వరి మొదటి పంట కోయబడిన తర్వాత ఈ రకము సేద్యము నకు చాల అనువైనది.

సేద్య వివరాలు:

పంటకాలము: విత్తనము వేసినప్పటి నుండి విత్తనముతయ

విశాలాంధ్ర

1970 ఆగస్టు 10 సోమవారం

డి. యం. కె. దమనకాండ

భూ పోరాటంలో పాల్గొనవున్న 8 వేల మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను, నాయకులను నిర్బంధించిన డి. యం. కె. ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా గర్హించుతున్నాము.

భూ సమస్య ప్రజాతంత్ర విప్లవంలో అంతర్భాగం. ఇరువదేండ్లుగా చేసిన వాగ్దానాలను అమలుజరపని కాంగ్రెసు నాయకత్వ దుష్ట విధానాల ఫలితంగా పేరుకుపోయిన సమస్య.

ఈ సమస్య పరిష్కరించేందుకు, గ్రామ సీమలలోని భూస్వామ్య వర్గాల భూ దురాక్రమణలను ప్రతిఘటించేందుకు ఉద్దేశితమైంది భూ పోరాటం.

ప్రజా సమస్యల పట్ల సానుభూతి, అవగాహన గలిగిన ఏ పార్టీ కూడా దీనిని శాంతి భద్రతల సమస్యగా చూడరాదు. పేద ప్రజలపార్టీగా ప్రకటించుకుని, ఆ ప్రాతిపదికపై కాంగ్రెసును ఓడించి, గద్దె నెక్కిన డి. యం. కె. ఈ మౌలిక విషయాన్ని విస్మరిస్తున్నది. తన వాగ్దానాలకు తానే ద్రోహం చేస్తున్నది.

ప్రభుత్వమే భూస్వాముల ఆక్రమణలోని భూములను తిరిగి తీసుకుని పేదలకు పంచదలచుకున్నపుడు ఈ పోరాటం అనవసరమంటూ శ్రీ కరుణానిధి ప్రకటించటం ఆశ్చర్యకరం. తాము అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు కావస్తున్నా బిర్లా భుక్తం చేసుకున్న 30 వేల ఎకరాలలో సెంటుపొలం ముట్టుకోని మంత్రివర్యులు ఈ దుష్ప్రచారానికీ, దమనకాండకూ పూనుకోవటం విడ్డూరంగా వుంది.

డి. యం. కె. ప్రభుత్వ దమనకాండను ప్రజా తంత్ర వాదులంతా ఖండించాలని కోరుతున్నాము.

రెండు శుభ వార్తలు

ఒకే రోజున రెండు శుభ వార్తలు వెలువడ్డాయి, పశ్చిమాసియాలో తాత్కాలిక కాల్పుల విరమణ ఒకటి. మాస్కో బాన్ ఒప్పందం రెండు.

అమెరికా శాంతి ప్రతిపాదనలను, ఈజిప్టు, ఇజ్రాయిల్‌లు రెండూ ఆమోదించటంతో, తాత్కాలిక కాల్పుల విరమణకు పూర్వరంగం ఏర్పడ్డది. ఐ. రా. స. మధ్యవర్తి గున్నార్ జారింగ్ తన కృషిని కొనసాగించవలసిందిగా నాలుగు అగ్ర రాజ్యాల ప్రతినిధులు తీర్మానం రూపంలో కోరారు. ట్రిపోలీలో ముగిసిన అరబ్ రాజ్యాల సభ శాంతిప్రతిపాదనలను ఆమోదించింది. ఈజిప్టు, జోర్డాన్, సిరియా, సూడాన్, లిబియాలు ఈ సభలో పాల్గొన్నాయి. ఇరాక్, అల్జీరియాలు మాత్రం హాజరు కాలేదు.

వీటన్నిటి ఫలితంగా మూడేండ్ల తరువాత, పశ్చిమాసియాలో, తాత్కాలికంగానే కావచ్చు, తుపాకిగుండ్ల వర్షం ఆగిపోయింది.

వివాదగ్రస్త అంశాలు ఇంకా అనేకం ఉన్నాయి. ఇజ్రాయిల్ సరిహద్దులు ఎలా ఉండాలనేది ముఖ్య సమస్య. యుద్ధాత్పూర్వపు సరిహద్దులకు ఇజ్రాయిల్ పరిమితంకావాలని అరబ్ రాజ్యాల వాదన. ఆ సరిహద్దులు తమకు తగు రక్షణ కల్పించటం లేదని ఇజ్రాయిల్ అభ్యంతరం.

జియొనిస్టు దురహంకారానికి ప్రాతినిధ్యం వహించే గాల్ పార్టీ, ఇజ్రాయల్ ప్రభుత్వం నుండి నిష్క్రమించింది. శాంతి ప్రతిపాదనలను వ్యతిరేకించే పాలస్తీనా గెరిల్లాలను, తన సహజ ధోరణిలో చైనా రెచ్చగొడుతున్నది.

ఏమైనప్పటికీ, సమస్య పరిష్కారానికి ఈనాడు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. అది జరిగిననాడు ఇజ్రాయిల్ అవతరణ నుండిఈనాటి వరకు- 22 ఏండ్లపాటు- ఆ ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్తత తొలగిపోగలదు.

ఇదే విధంగా మాస్కో బాన్ ఒప్పందానికి విశేషప్రాధాన్యమున్నది.

ఇది బల ప్రయోగ విసర్జన ఒప్పందం. యూరప్ దేశాల భౌగోళిక సమగ్రతలను గౌరవించటం, ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించటం ఇందులోని ముఖ్యాంశాలు.

ఈ ఒప్పందానికి బాన్ ఆమోదించటం, శాంతి శక్తులకొక ఘన విజయం. పశ్చిమ యూరప్‌లో యుద్ధోన్మాద కుట్రల కొక ఓటమి.

సోషల్ డెమొక్రటిక్‌పార్టీకి చెందిన విల్లీ బ్రాండ్ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ఐన తర్వాత యుద్ధోన్మాద ధోరణినడలి వాస్తవ ప్రాతిపదికపై వ్యవహరించాలనే విధానాన్ని చేపట్టాడు. తూర్పు జర్మనీని దౌత్యరీత్యా గుర్తించక పోయినా, ఆచరణలో స్నేహపూర్వకంగా వ్యవహరించాలనేధోరణివ్యక్తమౌతోంది. సోవియట్‌తో సత్సంబంధాలకై ప్రయత్నం కనిపిస్తోంది.

ఈ ధోరణి ఫలితంగానే ఈ ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ఫలితంగా, తూర్పు పశ్చిమ జర్మనీల మధ్య మరింతగా సత్సంబంధాలు ఏర్పడే అవకాశం ఉంది.

ఈ పరిణామం అంత సులభంగా జరుగుతుందని కాదు. పశ్చిమ జర్మనీలో ఫాసిస్టు శక్తులు బలంగానే ఉన్నాయి.

ఐనప్పటికీ, మాస్కో - బాన్ ఒప్పందం, పశ్చిమ యూరప్ రాజకీయాలలో ఒక గుణాత్మక మార్పుకు నాందికాగల సూచనలున్నాయి.

పోలీసు, భూస్వాముల దౌష్ట్యాలను ఎదిరించి పురోగమించే భూపోరాటం

భారత కమ్యూనిస్టు పార్టీ, అఖిల భారత కిసాన్ సభ, భారతీయ కేత్ మజూర్ యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యాన 1970 జూలై 1 వ తేదీన ప్రారంభింపబడిన అఖిల భారత భూ పోరాటం ఒక చారిత్రాత్మక ఘటన. గతంలో మన దేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ, అఖిల భారత కిసాన్ సభల నాయకత్వాన భూమికోసం పేదరైతుల, వ్యవసాయ కార్మికుల వీరోచిత పోరాటాలు అనేకం జరిగాయి. కాని వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగం, అదివాసీ ప్రజల దేశవ్యాపితంగా భూముల ఆక్రమణకై జరిపిన తొలి అఖిల భారత పోరాటం ఇదే. కార్మికుల పట్టణాలలోని తరతర పేద ప్రజానీకం ఉత్సాహవంతంగా యీ భూ పోరాటాన్ని బలపరచటం మరొక ప్రధానమైన అంశం. తొలిసారిగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యతను యీ పోరాటం ద్వారా అంకురార్పణ జరిగింది. మన దేశ ప్రజాస్వామిక ఉద్యమానికి మంది భవిష్యత్తు కలదనే అంశాన్ని యీ ఐక్యత సూచనప్రాయంగా తెలియజేస్తోంది.

కొద్దికాలంలో, ఒక నెలరోజులలోనే యీ ఉద్యమం ఎన్నో విజయాలు సాధించింది. దేశం మొత్తంపైన ప్రభుత్వానికి చెందిన వివిధ తరగతుల భూమి సుమారు 1,30,000 ఎకరాలు (పశ్చిమ బెంగాల్‌లో ఆక్రమించిన నిరామీ భూములు కూడా యిందులో రాగమే) యిప్పటికి ఆక్రమింపబడింది. ఈ భూములలో అత్యధిక భాగం భూములను దున్ని, విత్తనాలు కూడా చల్లారు. భూముల ఆక్రమణ, సాగుపద్ధతులు అత్యధికంగా పురోగమిస్తోంది.

బీహారు ముందంజ

ఇదే విధంగా, బీహారులో వివిధ ప్రాంతాల్లో మహాసభలు, భూస్వాములు పట్ట నిరుద్ధంగా ఆక్రమించిన అదివాసి ప్రజల భూములను అదివాసి ప్రజలు తిరిగి ఆక్రమిస్తున్నారు.

పేద రైతులకు, వ్యవసాయ కార్మికులకు పంపిణీ చేసేందుకు దేశంలో తగినంత భూమిలేనిది భూస్వాములు, ఇదా వ్యాపారులు, పత్రికలు, రాష్ట్ర ప్రభుత్వాలలో వీరిని బలపరిచేవారు చేస్తూ వచ్చిన అబద్ధపు ప్రచారాన్ని పూర్తి గా బట్టబయలు చేసినట్లయింది. ఇప్పటి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గిగ వచ్చి, ప్రభుత్వ భూములను వెంటనే పంపిణీ చేస్తామని, భూగరిష్ట పరిమితి చట్టాలను అమలు జరుపుతామని, ప్రకటనలు చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో భూ పోరాటం బలంగా వున్నచోట్ల, ప్రభుత్వ భూములు ఆక్రమించినవారికి, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టాలు యిస్తున్నాయి. ప్రజాస్వామ్యం ప్రభావం కారణంగా, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధికర పద్ధతుల్లో భూసంస్కరణ చట్టాలు సవరణలు కొన్ని చట్టబద్ధకార్యక్రమం తీసుకున్నాయి. తమిళనాడులో డి. యం. కె. ప్రభుత్వం భూపోరాటాన్ని బలవంతంగా అణచివేస్తానని ముందుగానెచ్చరించినా, ఉత్తర ఫ్రాంట్ జిల్లా క్రింద గల చెరకు తోటలకు, గోధుమలకు యిచ్చిన మినహాయింపులను రద్దు చేస్తానని ప్రకటించవలసి వచ్చింది. పై మినహాయింపుల పేరుతో భూస్వాములు వేలాది ఎకరాల భూములను దాచిపెట్టుకున్నారు. ప్రభుత్వ వివేకన స్థలాలలో నివసించే లక్షలాది పేద ప్రజల బీహార ప్రభుత్వం త్వరిత గతిని అన్యాయాలపై పట్టాలు యిస్తోంది. అంచేత 123 మంది బడా భూస్వాములు భూమిని ప్రకటించి, అధ్యక్ష భవిష్యత్తులో వారి భూకమతాలను గరిష్ట పరిమితి చట్టాన్ని ఎత్తివేయబడింది.

దేశవ్యాపితంగా 52 క్షేత్రాల ఆక్రమణ

కేరళ ఐక్యసంఘాన ప్రభుత్వంలో వామపక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అధికారంలోకివచ్చినపుడు మాత్రమే అత్యవసరమైన భూ గుత్తపరిమితిచట్టాలను

శ్రీ చంద్ర రాజేశ్వరరావు

(భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యదర్శి)

చేయగలవ్వారా, భూమిలేని పేదప్రజలకు భూములు లభించేటట్లు చేస్తారనేటంతగా వాస్తవం. అయినప్పటికీ భూ పోరాట ఉద్యమాన్ని కొనసాగించినట్లయితే భూమిలేని పేదప్రజలు ప్రభుత్వభూములను సంపాదించుకోగలుగుతారు. పట్టబద్ధంగా ఆక్రమించుకోబడిన కమతములను అదివాసీప్రజలు తిరిగివసూలు చేసుకుంటారు. ఇంతేకాదు రాష్ట్ర ప్రభుత్వాలు భూముల గరిష్ట పరిమితి చట్టాలను అమ్యుదయకర పద్ధతిలో తప్పనిసరిగా సవరించుకోవలసివస్తుంది.

పేదవారికూడా స్వంతకమతాలు కలవారు పెద్ద వ్యవసాయక్షేత్రాల ఆక్రమణ, భూములఆక్రమణ పోరాటాలు ప్రస్తుతం కొన్నిచోట్ల అగుపడుతున్నాయి. మొత్తంపైన వివిధ రాష్ట్రాలలో 53 వ్యవసాయ క్షేత్రాలను యీసంవత్సరంలో ఆక్రమించడం జరుగుతుంది. బీహార్‌లో 13 వ్యవసాయ క్షేత్రాలు, తమిళనాడులో 14 వ్యవసాయక్షేత్రాలు పై ఆక్రమణలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 123 వ్యవసాయ క్షేత్రాలు ఆక్రమణకు గురైనట్లు ప్రకటించబడినవి. ఆంధ్రప్రదేశ్‌లో 7 వ్యవసాయ క్షేత్రాలు, ఎర్రకోట రాష్ట్రంలో 11 వ్యవసాయ క్షేత్రాలు, పశ్చిమ బెంగాల్‌లో 6 వ్యవసాయ క్షేత్రాలు ఆక్రమణకు గురైనట్లు ప్రకటించబడినవి. ఈ ఆక్రమణలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఆక్రమణ క్షేత్రాలు పై ఆక్రమణలన్నీ కలుపగా 52 వ్యవసాయ క్షేత్రాలు ఆక్రమణకు గురైనట్లు వివిధ రాష్ట్రాలలో 53 వ్యవసాయ క్షేత్రాలను యీసంవత్సరంలో ఆక్రమించడం జరుగుతుంది. బీహార్‌లో 13 వ్యవసాయ క్షేత్రాలు, తమిళనాడులో 14 వ్యవసాయక్షేత్రాలు పై ఆక్రమణలన్నీ కలుపగా, ఇదా గుత్తపరిమితిచట్టాలను వివిధ రాష్ట్రాలలో అవి వ్యవసాయక్షేత్రాలుగా సుమారు 50 వేల ఎకరాల భూములున్నాయి. ఈ అన్ని క్షేత్రాలూ ఆక్రమించబడినాయి.

ఉత్తరప్రదేశ్‌లో లఖింపూర్‌వద్ద గల బిర్లా వ్యవసాయక్షేత్ర ఆక్రమణను భారత కమ్యూనిస్టు పార్టీ ఛైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే నాయకత్వం వహిస్తాడు. మధ్యప్రదేశ్‌లో అమ్లెయంలోని బిర్లా వ్యవసాయ క్షేత్ర ఆక్రమణకు పార్లమెంటులో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నాయకత్వం వహిస్తారు. ఇతర రాష్ట్రాలలోని వివిధ భూస్వాములు వ్యవసాయ క్షేత్రాల ఆక్రమణకు యీ క్రింది నాయకులు నాయకత్వం వహిస్తారు. తమిళనాడులో శ్రీ యస్. కె. కృష్ణన్, బీహార్‌లో శ్రీ యోగేంద్ర శర్మ, పంజాబ్‌లో శ్రీ అవతార్‌సింగ్ మక్కోర్, పశ్చిమ బెంగాల్‌లో శ్రీ భవానీసేన్, బీహార్‌లో శ్రీ ఎమ్. ఎ. అహమ్మద్ నాయకత్వం వహిస్తారు.

భూస్వాములు, వారిని బలపరచే అభివృద్ధి నిరోధక పార్టీలు చేసేదు ముమ్మరమైన కుట్రోపదేశం లేదు భూమిలేని పేదల ఉద్యమాన్ని అణచివేసేందుకు వారు సర్వప్రయత్నాలు చేస్తున్నారు. జనసంఘ్, సంయుక్త సోషలిస్టు, స్వతంత్ర పార్టీలు "కమ్యూనిస్టుల ప్రమాదాన్ని" గురించి వత్తిడి చేస్తున్నాయి. శాంతిభద్రతల భంగం పేరుతో యీ ఉద్యమాన్ని అణచివేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఒత్తిడి చేస్తున్నారు.

భూస్వాముల కుట్రలు

కమ్యూనిస్టు పార్టీలను నిషేధించవలసిందిగా కోరుతున్నారు. భూస్వాములంతా సంఘటితమై, భూమిలేని పేదలపై దాడి చేయవలసిందిగా ఆ పార్టీలు ఉత్సాహపరిస్తున్నాయి. రైతులు, వ్యవసాయ కార్మికులు ప్రజాస్వామ్యవాదులు భూస్వాములు, అభివృద్ధి నిరోధక పార్టీల 'కొమ్ము' కాస్తున్నారు. ఇప్పటికన్నదే భూస్వాములు, పోలీసుల తుపాకులకు 12 మంది పేదలు బలి అయారు. శాంతి భద్రతల రక్షణను పూనుకుంటే రాష్ట్ర ప్రభుత్వాలు భూస్వాముల తుపాకులను స్వాధీనం చేసుకుని, లైసెన్సులను రద్దు చేయడం అవసరం. భూస్వాములు కుట్రలు, కూహకాలను, పోలీసు విస్ఫోటాన్ని లెక్కచేయకుండా, భూ పోరాటం ముందుకుపోవడం ఒక శుభసూచన.

ఇటీవల మార్కోపురు మరణ రాజకీయ వాతావరణంలో అతివాదానికి బలికావడం కొత్త పరిణామం. భూమిలేని పేదలు ఉద్యమాన్ని వ్యవసాయంపై ఆధారపడి జీవించే ప్రజల, పేద

(మిగతా 3వ పేజీలో)

లేఖలు

షార్టెండు బి. ఇడి. శిక్షణ రద్దు కానున్నదా?

మహాశయా!

ఉపాధ్యాయవృత్తిలో కొందరు ప్రవేశించినది ఎలాగనగా, నైట్ కాలేజీలలోను, కరస్పాండెన్స్ ద్వారా యూనివర్సిటీ పరీక్షలను కూర్చుని స్వయం కృషిద్వారా ఆ పరీక్షలలో ఉత్తీర్ణులై పట్టభద్రులు కాగలుగుతున్నారు. ఈ పరిస్థితులలో పట్టభద్రులైన ఉపాధ్యాయులకు వారివారి పరిధిగేసు ప్రైవింగ్ లోగడనేపొందియుండిన కారణమున పూర్తికాలపు బి. ఇ. డి శిక్షణగాక స్వల్పకాలపు బి. ఇడి శిక్షణ నెర్పరచి ప్రభుత్వం ఉపాధ్యాయులను ప్రోత్సహించుచున్నది.

నెక్కండరీ గ్రేడు ఉపాధ్యాయుడు బి. ఏ. పాసయిన సందర్భంలో బి. ఇడి అనుటకు ప్రత్యేకమైన శిక్షణనిచ్చి ఉపాధ్యాయుని జీవనమునకు ఆ శిక్షణను దివ్యౌషధమై పరిణమించి విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుని వృత్తిపై ఆకర్షణ కలిగించి విద్యాస్థాయి పెంపొందించుటకు ప్రభుత్వము చేయుచున్న కృషి అభినందింపదగినది.

అదివరకు ఉపాధ్యాయులలోగల స్వజనాత్మక శక్తులను పెంపొందించి విద్యాస్థాయి పెరుగుటకు దోహదమీయగల పద్ధతిని ఒక కలంపోటుతో రద్దు చేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవనినీయున్నాంజని ఉపాధ్యాయ లోకానికి ఆశనిపాతమేకాలదు. ఉపాధ్యాయులకు గలిగిన ఒక సౌకర్యమును రద్దుపరచుట ద్వారా, వారిలో గల స్వజనాత్మక శక్తులను అణచుటకు చేయు ప్రయత్నమే కాక మరేమి కాలదు. అనేక ఆశలతో, అనేక వ్యయ ప్రయాసల పోర్చి కష్టపడి సాధించుకొన్న డిగ్రీ విద్యయోగ్యత ఫలవ ఉపాధ్యాయులలో కలుగజేయుట ప్రభుత్వమునకు కూడని పని.

ఈ దుర్య విద్యాభివృద్ధికి ఏ విధంగా దోహదము చేయగలదని ప్రభుత్వం భావించినదో, దీని ద్వారా సాధించవలసిన ప్రయోజన మేమిటో అనూహ్యం.

కావున ఉపాధ్యాయులను విముక్తులను చేసినట్లే రీతిగా ప్రభుత్వం షార్టెండ్ బి. ఇడి కోర్సును రద్దుపరచే ఆలోచన విరమించుట ద్వారా ఉపాధ్యాయులకు న్యాయము కలుగజేయవలసిందిగా కోరుచున్నాము.

ఇందుపై ప్రభుత్వము సంఘటిత ఆందోళనను తీవ్రతరం చేయాలని, కనీస మండలిలోగల ఉపాధ్యాయుల ప్రతినిధులు ఈ ఆందోళనకు సహకరించి ఈ ప్రయత్నమును విరమింపచేయుటకు పూనుకోవాలని కోరుచున్నాను.

ఇట్లు,
పి. వి. సుబ్బారావు, అధ్యక్షుడు,
కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ
ఫెడరేషన్ (రిజిస్టర్డు)

"నాకు నక్సలైట్లతో సంబంధంలేదు"

మహాశయా!

భారత కమ్యూనిస్టు పార్టీలో పదిసంవత్సరాలకు పైగా నేను సభ్యుడనై వున్నాను. కమ్యూనిస్టు పార్టీ చీలిక అనంతరం కొంతకాలం యే పార్టీలోను సభ్యత్వంలేదు. 1968 నుండి తిరిగి భారత కమ్యూనిస్టుపార్టీ తిరువూరు తాలూకా సమితిసభ్యులుగావుండూ దాని కార్యకలాపాలతో మాత్రమే సంబంధం కలిగి వున్నాను.

పెద్దవరం గ్రామ బంజరు సంపదం వందల్సంలో పేదలకు భూమి లభించే విధంగా కృషిచేయుటం జరిగింది. భూస్వాములు ఆక్రమించిన బంజరు భూములను పేదలకు పంచేందుకు తీసుకున్న తర్వాలు కొంతమంది స్వార్థపరులకు కంటకంగా వుంది. తిరువూరు వంద్రాయతీ సమితి నాయకులు బంజరు పంపకపు నిర్ణయాలను రాయమాదుచేసి తమకు బిస్టులైనవారికి భూమి దక్కేటట్లు చేసిన ప్రయత్నాలను ప్రతిఘటిస్తూ వచ్చాను. అంతేగాక గత వంద్రాయతీ ఎన్నికలలో వారిని అనుసరించడంకు సమితి అధికార గ్రూపు కక్షతో వున్నారు.

జూలై 30వ తేదీన పెద్దవరం గ్రామంలో పైగ్రేడ్ మాదిగగా నెం రోజుల నుండి వుంటున్న(వరయ్య గ్రామస్తుడు)వ్యక్తిని నక్సలైటులనేపేరుతో స్పెషల్ బ్రాంచివారు అరెస్టు చేశారు. యీ దాడిలో తిరువూరు వంద్రాయతీ సమితి క్లర్కు బి. మాదవరావు పోలీసు వెంట వున్నాడు.

నక్సలైటు వుద్యమంతోగాని, కార్యక్రమాలతో కాని నాకు ఎట్టి సంబంధము లేదు.

పెద్దవరం గ్రామపంచాయతి రిజర్వుసీటు ఎన్నిక జరుగబోతున్నది. గ్రామంలో భూస్వాములు, పై ఎన్నికదృష్ట్యాను బంజరు భూముల పంపకంలో నేను తీసుకున్న వ్యాఖ్యానంబట్టి, సమితి ప్రెసిడెంటు ప్రాపకంతో నన్ను యేదోరకంగా నక్సలైట్ గొడవల్లో యిరికించుటకు తప్పుడు రిపోర్టులు యిస్తున్నట్లుగా తెలుస్తోంది.

ఇట్లు,
నృసింహాద్రి శ్రీనివాసరావు, కార్యదర్శి,
గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ, పెద్దవరం.

పులిట్టేటికుర్రు తుపాను బాధితుల సాయం తాజేత

మహాశయా!

కొనసీమలో గత సంవత్సరం నవంబరులో వచ్చిన గాలివాన వల్ల నష్టపడిన కారణంగా పేద ప్రజలకు పంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారు యిటీవల పులిట్టేకుర్రుకు 10 టన్నుల ధాన్యం పంపారు.

వాటిని పంచిపెట్టుటకు పంచాయితీసభ్యుల నుండి దరఖాస్తులు తయారు చేసి పంపమని పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ద్వారా కోరాను. అడేవిధంగా మేము దరఖాస్తులు తయారుచేసి పంపాం. కాని మేము తయారు చేసి పంపిన దరఖాస్తులు వెనక్కు పెట్టి, ఏర్పాటు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, గ్రామకరణం కుమ్మక్కై వారిష్టంవచ్చిన వారికి కొంతమంది మిగతాది గ్రామకరణం గ్రామ నౌకర్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ కాజేశారు.

ఇది తెలిసిన కొందరు సభ్యులు రాయదారంపెట్టి ఆరుగురు మిగిలినవారికి కొంతవారికి ఇచ్చి పంపుకోమన్నారు. అప్పటి మిగిలిన దిన్యాన్ని రెవిన్యూఇన్‌స్పెక్టర్, గ్రామకరణం తమ సొంతానికి వినియోగించుకొన్నారు. ఇలాంటి అవినీతిపరులైన అధికారులనుండి ప్రజలను రక్షించవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు,
వక్కలంక భీమేశ్వరశర్మ,
గ్రామ పంచాయితీ సభ్యుడు,
పులిట్టేటికుర్రు.

విద్యార్థి ఫెడరేషన్ అభ్యర్థుల ఎన్నిక

కౌడిపల్లి స్కూలు విద్యార్థి సంఘ ఎన్నికలలో

కౌడిపల్లి, ఆగస్టు 8

మెదక్‌జిల్లా, నర్సాపూర్ తాలూకా కౌడిపల్లి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి 1970-71 సంవత్సరానికి జూలై 24 వ తేదీన జరిగిన ఎన్నికలలో విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

అధ్యక్షులుగా శ్రీ సి. హెచ్. దుర్గయ్య, కార్యదర్శిగా శ్రీ కె. సలాంఖుద్దీన్, సహాయ కార్యదర్శులుగా క్రీడాశాఖకు శ్రీయుతులు కె.సంగయ్య, కె.శంకర్, డి రామమోహన్, సాంస్కృతిక శాఖకు శ్రీ ఎ. కృష్ణమూర్తి, గ్రంథాలయ శాఖకు శ్రీ ఎం. పుండరీకం, సభ్యులుగా శ్రీయుతులు ఆర్. వెంకటేశం, ఇ. నరసింహులు, ఆర్.నాగేంద్రం, అంజయ్య సి. నరసింహులు ఎన్నికయ్యారు.



ఇటీవల జరిగిన కామన్వెల్త్ క్రీడలలో స్వర్ణ, రజత పతకాలు గెల్చుకున్న భారతీయ కుస్తీదారు సభ్యులను ఈ నెల 5 న ప్రధాన మంత్రి తన నివాసానికి పిలిపించారు.

ఈ చిత్రంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోపాటు కుస్తీదారు సభ్యులు. ఇతరులున్నారు.

సిండికేట్ కార్యకర్తల రాజీనామా

గుంటూరు, ఆగస్టు 9

గుంటూరుజిల్లా సిండికేట్ కార్యవర్గ సభ్యుడు శ్రీ టి. కృష్ణమూర్తి జిల్లాకార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

స్వతంత్ర, జనసంఘపార్టీలతో సిండికేట్ ఏర్పరచుకున్న ఫ్రంట్‌ను వ్యతిరేకిస్తూ తాను రాజీనామా యిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

చిలకలూరిపేట మున్సిపల్ ధనం దుర్వినియోగం

మూడేండ్లలో వచ్చిన రు. 15 లక్షల ఆదాయంలో ఖర్చుకాగా మిగిలిన రు. 7 లక్షలు ఏమైనట్లు?

చిలకలూరిపేట, ఆగస్టు 9

గుంటూరుజిల్లా చిలకలూరిపేట మునిసిపల్ పరిపాలన ప్రారంభమైన 3 సంవత్సరాలలో సుమారు రు. 15 లక్షల ఆదాయం వచ్చింది. అందులో సుమారు రు. 6 లక్షల జీతాలకు, మరో 3 లక్షలకు పైగా చిన్న చిన్న పనులకు మొత్తం రు. 8 లక్షల ఖర్చుకాగా మిగిలిన రు. 7 లక్షల అంతెల గారడీ మాత్రమేనని పట్టణ కమ్యూనిస్టు సమితి ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఇంకా ఆ ప్రకటనలో యిలా వుంది.

గణపవరం గ్రామపంచాయితీ ఇటుక మెదుము పోయించే నామినేషన్ పనుల పేరుతో ఎక్కువ భాగం దుబారా అయింది. ఈ నామినేషన్లు తతంగం అటు పాలకులకు యిటు అధికారులకులాభకారి బేరంగాసాగుతూంది.

ఒక్క సిమెంటు రోడ్డుగాని, తారు రోడ్డుగాని ఎక్కడా వేయలేదు. పట్టణంలో శ్రీలక్ష్మి మదుగురోడ్డు కట్టించేందుకు ఇదుటు వున్న రోడ్లు పోతుంటే, చూస్తూ వూరుకున్నారు.

ఉదాహరణకు నర్సరావుపేట - చీరాల రోడ్డు (నక్కగానివు) దాటి, కస్తూరిదారోడ్డు పాయి, నక్కగల రేకులదొడ్డి, 2వ వార్డులో గల రేకుల దొడ్డి, 3వ వార్డులో రెండు తరతరాలదొడ్డు రోడ్లు. ఈ విషయం మున్సిపల్ సమావేశంలో చర్చించాలని కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ మేకపోతులవిశ్వేశ్వరరావు రెండుసార్లు నోటీసుయిచ్చినా మున్సిపల్ పరిపాలనాధికారులు సమావేశంలో పెట్టలేదు. కారణం యేమిటో తోచనీయం.

ఎక్కడ చూచినా చెత్త, మురుగుదుతో పట్టణం చాలా అసహ్యంగా తయారైంది. సంవత్సరానికి రు. 6 లక్షలు ఆదాయం వస్తున్న సుమారు 3 నెలల క్రితం జిల్లా కలెక్టరు పద్దసుండి రు. 60 వేలు అప్పుతీస్తాను. అందులోనుండి 7 మెటల్ రోడ్లు, 11 గ్రావెల్‌రోడ్లు వేయించాడు. ఈ రోడ్లకు రు. 42 వేలు ఖర్చుయినట్లు చెప్పుకున్నారు. ఈ 18 రోడ్లు కూడా నామినేషన్ మీద యిచ్చినవే.

న్యాయంగా ఈ రోడ్లకు రు 20 వేలు కన్నా ఎక్కువ కావని చెప్పుకొంటున్నారు. ఇలా మున్సిపల్‌ధనం దుర్వినియోగం అవుతుంటే చూస్తూ వూరుకోక, పట్టణ ప్రజలంతా ఈ విషయమై ఆలోచించవలసిందిగా పట్టణ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి చేసింది.

బందరులో నాటికల పోటీలు

బందరు, ఆగస్టు 8

స్థానిక శ్రీ గణేష్ నాటక కళాసమితి ఆధ్వర్యాన నెప్టెంబరు 6 వ తేదీ నుండి ప్రారంభంకానున్న సాంఘిక నాటకం పోటీలకు దరఖాస్తులు కోరుచున్నాయి.

గెలుపొందిన సమూహాలకు వెండి షీల్డులతోపాటు మొదటి బహుమతి రు. 216 లు, రెండవ బహుమతి రు. 116 లు నగదు రూపంలో ఇవ్వబడును.

దరఖాస్తులు కార్యదర్శి గణేష్. నాటక కళా సమితి, పాత్రుని రోడ్, బందరు అందవలెను.

పద్మశ్రీ ఆర్స్ అసోసియేషన్ చిరుతానూరులో

చిరుతానూరు, ఆగస్టు 8

చిత్తూరుజిల్లా, చిరుతానూరు గ్రామంలో పద్మశ్రీ ఆర్స్ అసోసియేషన్ ఇటీవల స్థాపించబడింది.

అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ ఇ. శ్రీరాములురెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ కె.ఆర్. కె. రెడ్డి, కార్యదర్శిగా శ్రీ సి. మురళీ మోహన్, సహాయకార్యదర్శిగా శ్రీ సి. లక్ష్మణ్, కోశాధికారిగా శ్రీ ఎం. జి. బట్టా దాస్యులు, మరో 10 మంది కార్యవర్గ సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

పొనగంటి గాంధీ బహిష్కరణ

పిఠాపురం, ఆగస్టు 8

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు, పిఠాపురం తాలూకాకు తుకుడుమిల్లి సర్పంచ్ శ్రీ పొనగంటి గాంధీ జూలై 18 న జరిగిన పంచాయతీ సమితి ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ పరిష్కారం భంగకరంగా ప్రవర్తించినందుకు ఆయనను పార్టీ సభ్యత్వంనుండి తొలగిస్తూ తాలూకాకమ్యూనిస్టు సమితి తీర్మానించాడు.

మ్యునిసిపల్ టీచర్ల జీతాల బట్వాడాలో విపరీత ఆలస్యం

మహాశయా!

రాష్ట్రంలో గల మ్యునిసిపాల్టీల ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున గత సంవత్సరం నిబంధనలకు జీతాలు చెల్లించుటకు నెలల తరబడి ఆలస్యం జరిగింది. దీనికి ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయులు ఇబ్బందులయ్యారు.

ఈ సంవత్సరంకూడా అదే పరిస్థితి లేర్పడుతున్నట్లు మ్యునిసిపల్ అధికారులు చెప్పుచున్నారు. మార్చినుండి వేతనాలు పెంచువలసిన యింకా మ్యునిసిపాల్టీలపై భారంపడింది.

ఈ జనవరినాటికి కొనసాగిన మ్యునిసిపాల్టీల ఆర్థిక పరిస్థితుల గూర్చి దర్శించి కనీసం ప్రతినెలా సక్రమంగా సిబ్బందికి జీతాలు యిచ్చేందుకు ఏర్పాట్లను ప్రభుత్వంచే కలుగజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. యిందులకు ముఖ్యమైనది. పురాతన లాభ మార్పులు, విద్యా మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మ్యునిసిపాల్టీల ఆర్థిక లేమికి ఉపాధ్యాయులను గురి కాకుండా చూడవలసిందిగాను, అవసరమైతే వారినెలా ప్రత్



గుడివాడ మహిళా కళాశాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

గుడివాడ, ఆగస్టు 9

నూతనంగా స్థాపించబడిన స్థానిక మహిళా కళాశాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఉత్సాహపూరిత వాతావరణంలో, పుర ప్రముఖుల సమక్షంలో యీ ప్రారంభోత్సవం జరిగింది.

కాలేజీ వివరాలు

గుడివాడలో నేడు ప్రారంభమయ్యే మహిళా కళాశాల స్థానిక విద్యార్థినులకు, చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థినుల కివ్వగలదు ఎంతో సహాయకారి కాగలదు.

గుడివాడలో ఒక స్త్రీల కళాశాలను స్థాపించాలని శ్రీ లింగం వీరభద్రయ్య 10 సంవత్సరాలక్రితం భావించారు. 1968 డిసెంబరులో కళాశాలకోసం ఒక కమిటీని ఏర్పాటు చేశారు. 11 ఎకరాల స్థలాన్ని కొని యీ సంస్థకు కేటాయించారు.

ప్రెసిడెంటుగా శ్రీ కొండవల్లి బ్రహ్మానందరెడ్డి, సెక్రటరీగా అల్లూరి రామయ్య వైస్ ప్రెసిడెంటుగా లింగం వెంకటకృష్ణయ్య కోశాధికారిగా డాక్టర్ పి. యల్. నరసింహారావు కొంతమంది ప్రముఖులతో ఒక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ దానధర్మాలను వసూలుచేసి భవనాలను నిర్మిస్తున్నారు.

కళాశాల భవనాలకు డ్రయింగ్ వేసి ఒక ప్రక్క, మరొకవైపున గవర్నమెంట్ గోడౌన్సు, ఇంకొకవైపు సామర్లకోట రోడ్డు, మరొక వైపున రైల్వేలైను వున్నాయి.

ఈ కళాశాలకు ప్రధాన పోషకులు శ్రీ కొండవల్లి జానకిరెడ్డిగారి కుమారుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, రెండవదాత శ్రీ లింగం వీరభద్రయ్య, గన్నవరం కాలేజీ స్థాపకులు శ్రీ మేములపల్లి కోదండరామయ్య రీ నికి పక్కని హాస్టలు వసతిని ఏర్పాటు చేస్తున్నారు.

కళాశాల భవనాల నిర్మాణానికి సుమారు అరు లక్షల రూపాయల వ్యయం అయింది. మరో ఎడెనిమిది లక్షలు ఖర్చుకగలదని అంచనా.

కళాశాలలో ఇంటర్‌మీడియట్, డిగ్రీ క్లాసులకు కావలసిన లెక్చరర్లు హాస్టలు వసతులు అన్నీ భవనాలలోనే ఏర్పాటయ్యాయి. విద్యార్థినులకు అవసరమైన అట స్థలాలు ఏర్పాట్లుకూడ జరుగుతున్నాయి.

కళాశాల ఇంటర్మీడియట్‌లో ఇంగ్లీషు తెలుగు, హిందీ, మాథమాటిక్స్, ఫిజికల్ సైన్సు, బయోలాజికల్ సైన్సెస్, జనరల్ మాథమాటిక్స్, హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్, అడ్వాన్స్‌డ్ తెలుగు, కామర్స్, ఎకనామిక్స్ బోధిస్తారు.

బి. ఎ. డిగ్రీ తరగతులలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ, హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటిక్స్ బోధిస్తారు.

బి. ఎస్‌సిలో ఇంగ్లీషు, తెలుగు, హిందీ, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలను బోధిస్తారు.

కళాశాలకు చెందిన 11 ఎకరాల భూమి వేలరూపాయలు అయింది. వీటిలో ఎనిమిది ఎకరాలను మెరక చేయుటకు అరలక్ష ఖర్చయింది. క్లాసురూములు వస్త్రతరుకు లేబరేటరీలకు, కార్యాలయానికి మొత్తం అరలక్ష ఖర్చయింది. హాస్టల్ విభాగానికి లక్షకు స్థానంతోసహా మొత్తం మూడు అంతస్తుల భవనానికి, లెక్చరర్ హాల్స్ నిర్మాణానికి మూడు లక్షల 80 వేలు అయింది. లేబరేటరీల పరికరాలకు సుమారు 60 వేల రూపాయలవరకు అయింది. ఇప్పటికి మొత్తం అరు లక్షల 30 వేల రూపాయలు వ్యయమయ్యాయి.

పదిమంది అధ్యాపకులతో, 125 మంది విద్యార్థినులతో ప్రారంభమవుతున్న ఈ కళాశాలకు అక్టింగ్ ప్రిన్సిపాల్‌గా శ్రీమతి కె. సత్యవతీదేవి వ్యవహరిస్తున్నారు.

గుడివాడలో ఇప్పటివరకు ఎ.ఎన్.ఆర్.

కలకత్తాలో పోలీసు ఉన్నతాధికారుల సమావేశం

కలకత్తా, ఆగస్టు 9

పట్టణంలోని కాంతిభద్రతలను సమీక్షించడానికి కలకత్తా పోలీసు అధికారులు నేడిక్కడ లాల్ బజార్‌లోని పోలీసుశాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిపారు.

కలకత్తా పోలీసుకమిషనర్, పరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్, కేంద్ర రిజర్వుపోలీసు దళం డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పట్టణంలోని కాంతిభద్రతలను సమీక్షించడం జరిగిందని అందుకు అవసరమైన చర్యలు తీసుకోబడుతున్నవని సమావేశానంతరం, కలకత్తా పోలీసు అడిషనల్ కమిషనర్ విలేకరులకు తెలియజేశారు.

భూఆక్రమణలు మతోన్మాదవ్యతిరేక పోరాటమే

న్యూఢిల్లీ, ఆగస్టు 8

మతోన్మాదానికి, గుత్తాధిపత్యానికి పెట్టనికోటలైన భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చాలా ప్రారంభించిన భూఆక్రమణ పోరాటం కూడానికి మతోన్మాద వ్యతిరేక పోరాటమని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. జి. సర్దేశాయి నేడిక్కడ ఉద్ఘాటించారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పార్లమెంటేరియన్ల సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ఈ పోరాటాన్ని అణచివేసేందుకు వివిధ రాష్ట్రాలకు న్యాయ తర్కలు చేపట్టడం దురదృష్టకరమన్నారు.

మతోన్మాదులదాడి ముస్లింలు ఒక్కరిపైననే కాదు. రైతాంగం, కమ్యూనిస్టులపై కూడా వారు దాడి చేస్తున్నారు. ఇది నూతన పరిణామం. వారికి వ్యతిరేకంగా సమైక్యమైన పోరాటం అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

గుంటూరు విద్యార్థి సమ్మెకు శాసన సభ్యుల తోడ్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఆగస్టు 8

పి. యు. సి. సీట్లు సంఖ్య హెచ్చించాలని కోరుతూ గుంటూరులో జె. కె. సి. కళాశాల, హిందూ కళాశాల, ఎ. సి. కళాశాల నుంచి రాత్రి కళాశాల విద్యార్థుల సమ్మె నేడు 3 వ రోజు కూడ ప్రదర్శనగా కొనసాగింది.

రాత్రి కళాశాల విద్యార్థులు 3 వ తేదీ నుండి సమ్మెలో పాల్గొంటున్నారు.

శాసనసభ్యులు శ్రీయుతులు పేర్లోడి హనుమయ్య, కనక్కాయల అంకమ్మనాయుడు, జి. రామస్వామిరెడ్డి, శ్రీమతి భవన జయ, శాసనసభ్యులు సత్యులు శ్రీ కనపర్తి నాగయ్య విద్యార్థుల సమ్మెను బలపరుస్తూ పి. యు. సి. సీట్లు పెంచాలని కోరుతూ నేడు ముఖ్యమంత్రికి, డి. పి. ఐ. కి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్‌ఛాన్సలరుకు టెలిగ్రాంలు, మెమోరాండంలు పంపారు.

విద్యార్థి ఐక్యకార్యాచరణకమిటీ నాయకులు కూడా మెమోరాండంలు పంపారు.

హిందూ కళాశాలలో సమ్మెను భగ్నం చేయడానికి ఆర్. యస్, యస్; జనసంఘ శక్తులు తీవ్ర ప్రయత్నాలుచేసి విఫలమైనవి.

పట్టణంలోని ఇతర ప్రముఖులను, మేధావులను ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు కలుసుకొంటున్నారు.

బెంగాల్లో లక్షమంది బొగ్గు కార్మికులకు లే ఆఫ్ ప్రమాదం

అసన్‌సోల్, ఆగస్టు 8

పశ్చిమబెంగాల్‌లోని 181 కాలరీలో పనిచేస్తున్న లక్షమంది కార్మికులు ఆగస్టు 10వ తేదీనుండి లేఆఫ్ ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఈ కారణానికు గోమియోవద్దనున్న ప్రేమదుర్గాపూర్ వద్దలో సరఫరా చేయుకపోతేకు లేఆఫ్ తప్పక జరుగుతుందని బొగ్గు పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

దీనితోపాటు హజారీబాగ్‌జిల్లా, గోమియా వద్ద ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్‌లోని 4 వేల మంది ఆగస్టు 1 వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారు. తొలగింపబడ్డ కార్మికులనిపిలిపించుకోవాలని వీరి డిమాండ్.

శ్రీ కొయ్‌రాలా ఢిల్లీ పయనం చికిత్స కోసం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి. పి. కొయ్‌రాలా వైద్యపరీక్ష నిమిత్తం నేడు ఢిల్లీకి బయలు దేరారు.

గత కొద్ది సంవత్సరాలుగా ఆయన కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.

జర్మనీలో కాని, ఇంగ్లాండులోకాని చికిత్స చేయించుకోవలసిందిగా వైద్యులు శ్రీ కొయ్‌రాలాకు సలహా లివ్వడం, అయితే నేపాల్ ప్రభుత్వం ఆయనకు పాస్‌పోర్టు నిచ్చేందుకు నిరాకరించింది.

8 సంవత్సరాలపాటు రాజకీయ ఖైదీగా కష్ట అనుభవించిన తర్వాత 1968 లో ఆయనను విడుదల చేశారు.

అప్పటినుంచి ఆయన జెనీవా, ఢిల్లీ, బొంబాయి నగరాలలో చికిత్స పొందుతూనే వున్నారు.

జనరల్ ఆస్పత్రిలో నక్సలైట్ ముద్దాయిల బైటాయింపు సమ్మె

గుంటూరు, ఆగస్టు 8

నర్సారావుపేట తాలూకా దుందపరం భూస్వామి హత్యకేసులో నిందితులైన 18 మంది నక్సలైట్లు నేడు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యచికిత్స నిమిత్తం రాగా 1 వ ముద్దాయి క్రిమంచింటి వెంకట నర్సయ్య దగ్గరనే నెనంతో చెస్ట్ క్లినిక్ అసిస్టెంట్ డాక్టర్ రామచంద్రరావు అయిన్ కొట్టాడు.

అందుకు నిరసనగా ఆ 18 మంది వార్డు ఎక్కడానికి వ్యతిరేకించారు. డాక్టర్ క్షమాపణ చెప్పుకోవాలని వెంటనే బైటాయింపు సమ్మె జరిపారు.

లక్నో యూనివర్సిటీ విద్యార్థి నాయకుల అరెస్టు

లక్నో, ఆగస్టు 7

లక్నో యూనివర్సిటీకి చెందిన 7 గురు విద్యార్థి నాయకులను నేడు పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి. డి. చట్టాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ప్రారంభించిన ఉద్యమం రెండవరోజు నేటికి రెండవ రోజూకు చేరుకుంది.

నిన్న రాత్రివరకు ఎటువంటి దుష్పరిణామాలు జరగలేదని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ యన్. యన్. సక్సేనా నేడు యు. యన్. ఐ. విలేకరితో చెప్పారు.

పి. డి. చట్టం: జగ్‌జీవన్‌రామ్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ఎన్నడూ విచక్షణారహితంగా ఉపయోగించడానికు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జగ్‌జీవన్‌రాం నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెస్ ప్రధాన భాగస్వామి అయిన్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులపై పి. డి. చట్టాన్ని ఉపయోగించడంపై వ్యాఖ్యానించడంలేదని కోరగా ఆయన పై విధంగా అన్నారు.

"అది పరిస్థితులపై ఆధారపడివుంటుంది. రాష్ట్రంలోని పరిస్థితులు నాకు తెలియవు" అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి లు ప్రారంభించిన భూ ఆక్రమణ పోరాటాన్ని వస్తాయిస్తూ తమ పార్టీ అటువంటి ఉద్యమాలను ఆమోదించదన్నారు. అని సమస్యలను పరిష్కరించవలసివున్నది.

మిగులు భూములను స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంపిణీ చేయవలసింది ప్రభుత్వమేనని అన్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతిలోకి తీసుకోరాదన్నారు.

తమ పార్టీ అధికారంలో వున్నప్పటికి భూ సంస్కరణలు అమలు జరగలేదోనని అనుకున్నట్లే ఆందోళన అవసరమనిపించి తన పార్టీ కార్యకర్తలకు గట్టిగా ఆదేశాలు నూడతనను అయన పుంజుకొట్టాడించారు.

గరిష్ట పరిమితికి మించిపోయి వున్న వారికి మీ పార్టీ ఎన్నికల టికెట్లను తిరస్కరిస్తుందా అన్న ప్రశ్నకు జవాబిస్తూ, భూసంస్కరణల చట్టాలు వచ్చే ఎన్నికలలోపు అమలు జరగాలన్నారు.

భూసంస్కరణల అమలుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుంటున్నాయన్నారు.

చక్కెరమిల్లుల జాతీయీకరణ సంపత్సరం పాటు వాయిదా వేయడంవల్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బొంబాయి కాంగ్రెస్ తీర్మానాన్ని ఉల్లంఘించలేదని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఆ తీర్మానం అమలుకు కాలపరిమితి విధించబడలేదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమర్థించారు.

ముస్లింలకు అవసరమైన రక్షణను ముస్లింలీగ్ ఇవ్వజాలదు కాబట్టి దాని కార్యాలయ విస్తరణ వాంఛనీయమైన పరిణామం కాదన్నారు.

కావలిలో ఇరువురి అరెస్టు

కావలి, ఆగస్టు 8

కావలి నివాసులైన శ్రీ కొత్తపాలెపాటి కోటయ్య (వయస్సు 60) ను ఆయన కుమారుడు శ్రీ వెంకటేశ్వర్లు (25) సంబంధ నిటి ఉదయం ఇక్కడ కావలి పోలీసు ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేశారు. అరెస్టు చేయడానికి గల కారణాలను వివరించకుండానే వారిని అరెస్టు చేశారు.

శ్రీ కొత్తపాలెపాటి కోటయ్య, ఆయన కుమారుడు వెంకటేశ్వర్లు గత రెండేళ్ళుగా తమ పిల్లలను చదివించుకుంటూ కావలిలో ఉంటున్నారు. వీరి స్వగ్రామం ఒంగోలు జిల్లా కందుకూరు తాలూకా పెరిదేసి.

వీరిని పోలీసులు ఎక్కడకు తీసుకెళ్ళింది తెలియ రావడం లేదు. వీరి కుటుంబ సభ్యులు వారి రక్షణ విషయమై ఆందోళన చెందుతున్నారు.

తమిళ నాడులో అరెస్టులకు నిరసన

పుదుచ్చేరి, ఆగస్టు 8

తమిళనాడులో కమ్యూనిస్టుపార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసినందుకు పుదుచ్చేరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి తమిళనాడు ప్రభుత్వాన్ని నిరసించారు.

భూమిలేనిరైతులకు భూములపంచడానికి దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో తమిళనాడు కమ్యూనిస్టుపార్టి ప్రారంభించిన ఉద్యమం ఒక రాగమేనని ఆయన అన్నారు.

అరెస్టయిన వారందరిని విడుదల చేయాలని ఆయన తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రతీప శక్తుల కుట్రలే మత ఘర్షణలకు కారణం

పార్లమెంటేరియన్ల సదస్సులో ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రగతిని, మార్పుని వ్యతిరేకించే పురాభావ చిహ్నాలైన ప్రతీప శక్తుల కుట్రలే మతోన్మాద ఘర్షణలకు కారణమని ప్రధాని శ్రీమతి గాంధి నేడిక్కడ మతోన్మాదానికి వ్యతిరేకంగా పార్లమెంటేరియన్ల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్ఘాటించారు.

ఇలాటి శక్తులు కూడా ప్రగతి గురించి చేశారు. మాట్లాడుతూంటాయని అయితే వారు చెప్పే కబుర్లకీ, చేసే దుర్యోధనాదూరం ఉంటుందనీ ప్రధాని చెప్పారు. అయితే ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా ఏ ఒక్క పార్టినీ గాని, సంస్థనుగాని పేర్కొనలేదు.

మత తత్వాలను ప్రజలకు చీల్చి, ఒకరిపై ఒకరికి అపనమ్మకాలు రగిల్చుతాయి. సమైక్యత లేనిదే, మతం మనం శేషాలు లేకుండా ప్రజలంతా తమ ప్రాణాలు, మాన, ధనాలకు భద్రత ఉందనే భావం లేనిదే దేశంలో ప్రగతి పాద్య పడదని ఆమె అన్నారు.

మతోన్మాద దౌర్జన్యాలు అన్నమాట హిందువులకు ముస్లింలకు మధ్య ఏర్పడేదిగా తమిళనాడని ఒకవైపుతంలో ఉన్న ఎత్తిన్న గ్రూపుల మధ్య ఏర్పడేయనా దీని క్రింద వస్తాయనీ ఆమె అన్నారు.

ఇలాటి దౌర్జన్యాలు భయంకరమైన అంటువ్యాధి లాటివి. అవి ప్రారంభమైతే విస్తరిస్తూనే ఉంటాయి. ఎత్తిన్న విద్యావంతులు రెండు గ్రూపుల మధ్య ప్రారంభమైన ఈ ఘర్షణలు ఆయా సమాజాలలో గ్రూపులన్నిటినీ ఈ కబంధ హస్తంలోకి లాగే ప్రమాదం ఉంటుంది అని తమ అన్నారు.

పౌరుల బాధ్యత

ఈ మతోన్మాద నిర్మూలనకు ప్రభుత్వం చేయగల్గింది చేస్తూనే ఉంటుందని అయితే అది చాలదని ప్రధాని అన్నారు.

దేశంలో ప్రతి పట్టణంలోను ప్రతి పల్లెలను, ప్రతి విధిలోను ఉన్న పౌరులు మత సామరస్యాన్ని అవగాహన చేసుకొని తన పొరుగువారికి రక్షణ కల్పించడం తన బాధ్యతగా గుర్తించాలి. ఇలాటి ఘర్షణలో తన పొరుగువారికి ఎలాటి ప్రమాదం జరగకుండా కాపాడటం తన ధర్మంగా భావించాలి అని ఆమె అన్నారు. పౌరులందరిని ఈ విషయమై పట్టాసపూరితుల్ని గావించేందుకు ఉద్యమించాలని ప్రారంభించాలని ఆమె ఉద్ఘాటించారు.

జాతీయ సమైక్యతా మండలి సభ్యులను రాష్ట్రప్రభుత్వాలు అనుసరించేందుకు అవసరమైన కృషిచేయాలని ప్రభుత్వం గానిస్తున్నట్లు ప్రధాని చెప్పారు.

ఇలాటి సదస్సులు ప్రజలలో మత సామరస్యాన్ని కల్గించేందుకు దోహదం చేయగలవన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తపరిచారు. పార్లమెంటు సమ్మేళన ఇందుకు పూనుకున్నందుకు అభినందించారు.

మత సామరస్య సాధనకోసం సమస్యని ఇందులో పార్టీభేదాలు విస్మరించి కృషిచేయాలని ప్రధాని విజ్ఞప్తిచేశారు.

మత తత్వాలను నిరోధించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం వైపున కొన్ని బలహీనతలు ఉన్నమాట వాస్తవమేనని ఆమె అంగీకరించారు.

శ్రీ సర్దేశాయ్ ప్రసంగం

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నాశనంచేసి, అభివృద్ధి నిరోధక నిరంకుశ పాలనను తేవడమే మతోన్మాదపార్టీల లక్ష్యం అని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. జి. సర్దేశాయ్ హెచ్చరించారు.

ఇప్పుడు దేశంలో మతోన్మాదం కొత్త వేషం వేసుకుని తిరిగి వడగ విన్యాసాలు చేస్తోందని ఆయన అన్నారు.

ఈ కొత్త వేషంలో వస్తున్న మతోన్మాదం పూర్వకాలంలోకన్నా చాలా ప్రమాదకరమైందని ఆయన హెచ్చరించారు. ఇప్పటిది దౌర్జన్యయుత జాతీయ దురహంకార రూపాన్ని ధరిస్తున్నది. ప్రజలు ఎన్నిగా ఈ మతోన్మాద పార్టీల కైవసంలోకి పోతున్నారు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రధాని వ్యక్తపరిచిన భావాలతో శ్రీ సర్దేశాయ్, ఏకీభావం ప్రకటించారు.

మతోన్మాద శక్తులకు సమాధికట్టక పోతే దేశంలో సోషలిజంగాని పార్లమెంటరీ ప్రజా స్వామ్యంగాని పుండదేదని హెచ్చరించారు.

5 ప్రతిపక్షాల నాయకుల సమావేశం

లక్నో, ఆగస్టు 8

రాష్ట్రంలో పి.డి. ఆర్డినెన్స్, విశ్వవిద్యాలయాల సవరణ ఆర్డినెన్సుల జారీ అనంతరం అధికారంలో ఉన్న మిశ్రమ ప్రభుత్వం జనసంఘ నిర్మూలాన్ని కొనసాగిస్తోందని యు.ఎన్. జనసంఘంలోని అయిదు ప్రతిపక్ష పార్టీల నాయకుల సంయుక్త సమావేశంలో తీర్మానించారు.

సిండికేట్, జనసంఘ్, ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి, ఇండిపెండెంట్ గ్రూపుల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అధికారంలో ఉన్న పక్షం సభ్యులకు కూడా ప్రభుత్వ ఆర్డినెన్సులపై అభిప్రాయ భేదం ఉందనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ విషయమై గవర్నర్‌ను కలుసుకోవాలనికూడా వారు నిర్ణయించారు.

జనసంఘ సమావేశం లేనపుడు విధింపబడిన ఆర్డినెన్సులను జనసంఘ పరిరక్షించేందుకు వీలుగా విధానసభ (అసెంబ్లీ) సమావేశాన్ని ఏర్పాటుచేయవల్సిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేయాలనికూడా వారు నిర్ణయించారు.

మార్క్సిస్టులపై నక్సలైట్ల దాడి

కలకత్తా, ఆగస్టు 7

హౌరాజిల్లా బాలివద్ద మార్క్సిస్టు అనుయాయులు, నక్సలైట్లకు జరిగిన ఘర్షణలో ఇద్దరు మార్క్సిస్టులను నక్సలైట్లు పొడిచి చేశారు.

ఈ ఘర్షణలో ఇంకా అనేకమంది గాయపడ్డారు. ఈ సందర్భంలో పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. ఒక బాంబు, ఇతర మారణాయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

గాయపడినవారిపరిస్థితి ప్రమాదంగావుంది.

ఈ రెండు గ్రూపుల మధ్య దాదాపు ఒక గంట ఘర్షణ జరిగింది. వీరు బాంబులు, ఇటుకలు, ఇతర మారణాయుధాలు ప్రయోగించినట్లు పోలీసులు చెప్పారు.

కేసుకొట్టివేత

విశాఖపట్నం, ఆగస్టు 8

దింతనల్లి తాలూకా, నిమ్మలదొడ్డి, కొక్కిరవల్లి గడ్డలో సమాజ్‌వాదీ, ఆ ప్రాంతంలోని ధనికులను, వడ్డీ వ్యాపారులను తంపివేసేందుకు కుట్ర చేశారని పోలీసులు, కొందరిపై జనాయించిన కేసును, విశాఖపట్నంజిల్లా అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ రామమూర్తిరాజు కొట్టివేశారు.

డాక్టర్ ఎం. ఎల్. నారాయణ, శేఖర్, పులింటి, రంగారావు, అప్పారావురెడ్డి, జన్నాది సుబ్బారావు, సృష్టీసింగ్, బిపిన పూర్ణయ్య, వెంకటనాయుడు తీ కేసులో ఇరికించబడ్డారు.

ముద్దాయిల తరపున శ్రీ వెంకట్రామ నాయుడు, శ్రీ వలవలిరావు, శ్రీ కేవన్నారాయణ వాదించారు. ప్రాసిక్యూషన్ తరపున శ్రీ రమణ పాత్రుడు వాదించారు.

కేరళ ముస్లిమ్ లీగ్ ఆమోదం

ఐక్యసంఘటన కనీస కార్యక్రమానికి

కోజికోడ్, ఆగస్టు 9

ఐక్యసంఘటన కనీస కార్యక్రమాన్ని కేరళ ముస్లిమ్‌లీగ్ రాష్ట్ర పార్లమెంటరీబోర్డు నిన్న చర్చించి ఆమోదించింది.

మధ్యంతర ఎన్నికలలో ముస్లిమ్‌లీగ్ పోటీచేసే నియోజకవర్గాలు వాటిలో పోటీచేసే అభ్యర్థులపై ప్రాథమిక తర్జుమా జరిపింది.

ఆగస్టు 16 న కన్నూర్‌లో జరిగే పార్లమెంటరీబోర్డు సమావేశంలో అభ్యర్థులకు సంబంధించి తుది నిర్ణయం చేస్తుంది.

ఐక్యసంఘటన కన్వీనర్ ఆగస్టు 11 న సమావేశం జరుపుతుంది. సీట్ల పంపిణీపై తుది నిర్ణయం చేస్తుంది.

ఆగస్టు 18 న కేరళ ముస్లిమ్‌లీగ్ రాష్ట్ర సమితి ఎన్నికల సంయుక్త సమావేశం జరుపుకుంటుందని ప్రకటించారు.

వచ్చే వారం నుండి ముస్లిమ్‌లీగ్ ఎన్నికల రంగం లోనికి ప్రవేశిస్తుంది.

కమ్యూనిస్టు పార్టీ, కేరళ కాంగ్రెస్ చర్చలు ముగింపు

తిరువనంతపురం, ఆగస్టు 8

రాష్ట్రంలో రానున్న మధ్యంతర ఎన్నికల్లో సీట్లు సర్దుబాటు విషయమై కమ్యూనిస్టు పార్టీ, కేరళ కాంగ్రెస్ మధ్య జరిగిన ప్రాథమిక చర్చలు నేడు ముగిశాయి.

చర్చల్లో పురోగతిస్థితిలేదని కేరళ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. ఎం. జార్జ్ చెప్పారు. తమపార్టీ కార్యవర్గం రేపు సమావేశమౌతున్నదని, చర్చల వివరాలు కార్యవర్గానికి తెలియజేస్తామన్నారు. తుది నిర్ణయం చేయవలసింది కార్యవర్గమే నన్నారు.

సీట్ల సంపిణీ విషయమై తుది ఒప్పందానికి రావడానికి ఐక్యసంఘటన పార్టీలు ఆగస్టు 11 న ఎన్నికలకోసం సమావేశమౌతున్నవి.

కొట్టాయంలో సమావేశ వర్గంతో సహా కొన్ని స్థానాల విషయంలో తమ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ గట్టిగా పట్టుపడుతున్నాయని శ్రీ జార్జ్ చెప్పారు.

కేరళ కాంగ్రెస్‌తో ప్రాథమిక చర్చలు ముగిశాయని, రెండు పార్టీలమధ్య తదుపరి చర్చలు కొనసాగుతాయని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె.ఎన్. అనందన్ చెప్పారు.

ఆగస్టు 9 న త్రిచూర్‌లో జరగవలసిన కమ్యూనిస్టు సమితి సమావేశం వాయిదా వేయబడినట్లు ఆయన చెప్పారు.

ఆగస్టు 15 ఉత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

స్వాతంత్ర్య దిన ఉత్సవాలలో పాల్గొనేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

ఆగస్టు 15 న సైనిక బలగాలు, పోలీసులు సమర్పించే గౌరవ వందనాన్ని ఎర్రకోట వద్ద ప్రధాని స్వీకరిస్తారు.

ఎర్రకోటపై ప్రధాని జాతీయపతాకాన్ని ఎగుర వేస్తారు.

రాష్ట్రపతి భవన్‌లోనూ ఉత్సవాలు జరుగుతాయి.

రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కాలేజీలలోను స్కూళ్ళలోను తగు ఉత్సవాలు జరుపవలసిందిగా కేంద్రంకోరింది.

కాంబోడియా విముక్తి సేనల అప్రతిహత దాడులు

నాంఫెన్, ఆగస్టు 9

నాంఫెన్ పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలో సాంగ్ పట్టణంపై విముక్తిసేనలు మళ్ళీ దాడులు ప్రారంభించాయి.

నాంఫెన్‌కు ఈశాన్య ప్రాంతంలో 75 కిలో మీటర్ల దూరంలో ఉన్న స్కౌన్ పట్టణంపై కూడా విముక్తిసేనలు తీవ్రంగా దాడిచేశాయి.

కాంపాగ్‌చామ్ ప్రాంతం రాజధానిఅయిన ప్రేబోటంగ్ పట్టణంవద్ద కూడా కాంబోడియా విముక్తి సేనలు తీవ్రంగా దాడులు నాగిస్తున్నాయి. విముక్తి సేనలు వియామ్ కిన్ వద్దనున్న విమానాశ్రయంపై దాడి చేయాలని కాంబోడియా ప్రభుత్వం విన్న వించింది.

నాంఫెన్‌కు దక్షిణ దిశలోవున్న సాంగ్ పట్టణంపై ఈవారంలోనే మూడు సార్లు దాడిచేశారు.

కాంపాంగ్‌చామ్ విమానాశ్రయాన్నికూడా కాంబోడియా విముక్తి సైనికులు ధ్వంసం చేశారు.

తప్పిపోయిన జాలర్లకై అన్వేషణ

లండన్, ఆగస్టు 9

శుక్రవారంనాడు జాడ తెలియకుండా పోయిన 100 మంది జాలరుల ఆచూకీకై రోజుల్లోనూ, విమానాలద్వారా గాలిస్తున్నారు.

శుక్రవారంనాడు వచ్చిన తుఫానులో 25 బోట్లలో వున్న 100 మంది జాలర్లు సింహళం నైఋతి తీరంలో జాడ తెలియకుండా పోయిన విషయం పాఠకులకు విదితమే. తుఫానువల్ల తీవ్ర నష్టం సంభవించింది.

ఏప్రిల్‌లో 149 కంపెనీల రిజిస్ట్రేషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 9

1956 కంపెనీల చట్టం క్రింద ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో 149 కంపెనీలు రిజిస్టరు చేయబడ్డాయి.

ఇందులో 8 ప్రభుత్వ రంగకంపెనీలు 140 ప్రైవేటు రంగ కంపెనీలు. వీటిలో మొత్తం రు.4.08 కోట్లు రు. 18.07 కోట్లు అధికార పెట్టుబడులున్నాయి.

ఆ కంపెనీల రిజిస్ట్రేషనులో మహారాష్ట్ర ప్రథమ స్థానం వహించింది. మహారాష్ట్ర 28, ఎత్తిన బెంగాల్ 24, ఢిల్లీ, 22, మైసూరు.12, తమిళనాడు.10, ఉత్తరప్రదేశ్.9, కేరళ.8, గుజరాత్.7, సంతాల్.6 ఆంధ్రప్రదేశ్.5, హర్యానా.4, అస్సాం.3, బీహార్.3, ఒరిస్సా.2, రాజస్థాన్.2, హిమాచల్‌ప్రదేశ్.1, పంజాబ్.1, పుదుచ్చేరి.1, కంపెనీలు రిజిస్టరు చేసుకున్నాయి.

కావలి తాలూకా జనాభా వివరాలు

కావలి, ఆగస్టు 8

నెల్లూరుజిల్లా కావలితాలూకాలో నిర్గామాల జనాభా లెక్కల కార్యక్రమం కావలి తాలూకా తహసీల్దారు వారి కార్యాలయంవద్ద ఆగస్టు 10 వ తేదీనుండి 22 వ తేదీవరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి ప్రారంభింపబడుతుంది. జనాభా అధికారులుగా కావలి రెవెన్యూ డివిజనులు అధికారులుగా వుంటారు.

వ్యవసాయ కార్మిక సమావేశపు ప్రకటన

కావలి తాలూకాలో జరిగే జనాభా కార్యక్రమం సందర్భంగా ఆగస్టు 10వతేదీన ప్రదర్శన వుంటుంది. భూ ఆక్రమణ ఉద్యమ సందర్భంగా యీ ప్రదర్శన వుంటుంది. ఈ ప్రదర్శనలో వ్యవసాయ కార్మికులు, రైతులు విరివిగా పాల్గొనాలని జనాభా అధికారులవద్ద జరిగ

భూ ఆక్రమణ పోరాట సంరంభం

ద్విగుణీకృత ఉత్సాహంతో సన్నాహాలు

150 గ్రామాల్లో భూ ఆక్రమణ ప్రచారం

ఒంగోలు జిల్లా యువజన సదస్సు

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, ఆగస్టు 9

భూ ఆక్రమణ పోరాట ఉద్యమాన్నిగురించి సైకిళ్ళపై మొత్తం 150 గ్రామాలలో ప్రచారం చేయాలని ఒంగోలుజిల్లా యువజన సదస్సు కార్యక్రమం తీసుకొన్నది.

ఒంగోలుజిల్లా యువజనసదస్సు ఆగస్టు 4వ తేదీ ఒంగోలులో అయ్యన్న పెట్టినప్రాంగణంలో జరిగింది. జిల్లాలో వి అన్ని తాలూకాలనుండి 200 మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు. సమావేశ ప్రారంభంలో శ్రీ వెంకటేశ్వర్లు యువజన సంఘపతాకాన్ని ప్రతిష్ఠించారు. శ్రీ యు తులశంకరయ్య, డి పనిశెట్టిసుబ్బారావు, వి. రంగనాయకులు అధ్యక్షవర్గంగా ఎన్నికైనారు.

శ్రీ టి. రామనాథం, కె. గోపినాథం, సూకకోటి కోటయ్య, గుజ్జా కోటిరెడ్డి, డి. శీతారామయ్య సారథ్య సంఘంగా ఎన్నికైనారు.

శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

రాష్ట్ర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ప్రతాపరెడ్డి రాజకీయ రిపోర్టు ఇచ్చారు. అన్ని తాలూకాలనుంచి స్థానిక రిపోర్టులు, తర్వులు అయిన తమవారి త్వరలో జిల్లా మొత్తంలో 10 వేల యువజనసంఘ పత్యేకత్వం చేర్పించి మహాసభ జరుపుటకు నిర్ణయించారు.

భూ ఆక్రమణ పోరాట కార్యక్రమం ప్రచారంలో భాగంగా ఒంగోలు, కందుకూరు సైకిళ్ళపై 109 గ్రామాలలో 4 దినాలు, గిద్దలూరు దళం 10 గ్రామాలలో, వేటపాలెం దళం 20 గ్రామాలలో, కనిగిరి దళం 30 గ్రామాలలో ప్రచారం సాగించాలని నిర్ణయించారు.

సమీప కేంద్రాలలో యువజనసంఘం అధ్యక్షులతో భూ ఆక్రమణ సాగించాలని నిర్ణయించారు.

వర్షాలు కొద్దిగా పడుతున్నందున విస్తృతంగా నిర్వహించుటకు జిల్లా కమిటీ గ్రామాలవారిని అన్నుకున్నారు.

శ్రీ డి. శంకరయ్య అధ్యక్షులుగా, శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు ప్రధానకార్యదర్శిగా, శ్రీ పనిశెట్టి సుబ్బారావు కోశాధికారిగా, శ్రీ కె. గోపినాథం, డి. శీతారామయ్య, ఉపాధ్యక్షులుగా, శ్రీ గుజ్జా కోటిరెడ్డి సహాయ కార్యదర్శిగా, మరి అనుగుణ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. మరో ముగ్గురు కమిటీలో చేరికకొనుటకు కమిటీకి అధికారం యివ్వబడింది

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యక్రమం

తిరుపతి, ఆగస్టు 9

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశం ఈనెల 2 వ తేదీ తిరుపతిలో జరిగింది. శ్రీ డి జగన్నాథం అధ్యక్షత వహించారు.

జిల్లాసమితి కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ జిల్లాలో ప్రభుత్వ ఇంకుడు భూములను భూమిలేని రైతు వ్యవసాయ కార్మికులకు పంచాల్సిన అవసరంగురించి వివరించారు.

చంద్రగిరితాలూకాలో కమ్యూనిస్టుయువజన క్రిందపనిచేసిన దాదాపు 3500 ఎకరాల సారవంతమైన ఇంకుడు భూమిని, ఇదేతాలూకాలో సేద్యయోగ్యమై విడు వయోగంగా పడివున్న మరికొన్ని భూములను, సత్యవేడు తాలూకా వరదయ్యపాళెం ప్రక్కన వున్న కొండాపండని ఇంకుడుభూములను, పుంగనూరు తాలూకా చదుంబాడా భూస్వామి, ప్రముఖుడు కాంగ్రెసు కార్యకర్త శ్రీ రామస్వామిరెడ్డి వారిక్రింద పేరున ఆక్రమిస్తున్న 900 ఎకరాల సారవంతమైన ఇంకుడు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు స్వాధీనత్వం వహించి, స్థానిక పేదలు ఆక్రమించుకుల్లు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది.

తిరుపతి యుట్టుపల్లి దాలాయందు విద్యార్థులకు యస్. వి. యూనివర్సిటీ వివిధ కళాశాలల్లో ప్రవేశంలేకుండా చేస్తున్నందున దాన్ధులైన అభిర్థుల ఎక్షణాత్ దర్శనాలను కౌన్సిల్ విరమిస్తూ ఈ విషయంలో న్యాయం చేకూర్చవలసిందిగా ప్రభుత్వ జోక్యాన్ని అర్థిస్తూ కౌన్సిల్ మరొక తీర్మానంలో కోరింది.

గుంటూరు తాలూకాలో

మంగళగిరి, ఆగస్టు 9

గుంటూరు తాలూకా కమ్యూనిస్టు సమితి పక్షాన కార్యక్రమాలు విస్తృత సమావేశం మంగళగిరిలో నిన్న గోపా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, భూ పోరాట కార్యక్రమం గురించి వివరించిన తదుపరి తాలూకాలో ఆక్రమించబడానికి తగిన ఇంకుడు గురించి-ఇండ్ల స్థలాలను గురించి చర్చించి, నాలుగు కేంద్రాలలో భూ ఆక్రమణ సాగించాలని నిర్ణయించారు. తర్వాత తాలూకా రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి మల్లికార్జునరావు తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొన్నుల శివారెడ్డి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ ఆకుల శివరామకృష్ణయ్య తదితరులు వారు పాల్గొన్నారు. భూఆక్రమణ పోరాటానికి నాందిగా ఆగస్టు 10 వ తేదీన మంగళగిరిలో ప్రదర్శన జరపాలని రాత్రికి బహిరంగసభ జరపాలని నిర్ణయించారు.

మంగళగిరి

మంగళగిరి, ఆగస్టు 8

మంగళగిరి ఏరియాలో భూ ఆక్రమణ పోరాటానికి ప్రజలను తదితరులను సమీకరించటానికి ఆయా గ్రామాల భూ సమస్యను ఇండ్ల సమస్యను గురించి వివరాలు సేకరించడానికి చినకాకాని, వడ్డేశ్వరం, పెనుమడ్లపూడి, కొలనుకొండ, తక్కెళ్ళపాడు గ్రామాల్లో ఆగస్టు 2 వ తేదీనుంచి 5 వ తేదీవరకు సమావేశాలు జరిపి సమస్యను వివరించటం జరిగింది. చినకాకానిలో జరిగిన సమావేశానికి శ్రీ యార్లగడ్డ సుబ్బారావు అధ్యక్షత వహించారు. 60 మంది వ్యవసాయ కార్మికులు హాజరైనారు.

వడ్డేశ్వరంలో జరిగిన సమావేశానికి సర్పంచు, సానుభూతిపరులు, వ్యవసాయ కార్మికులు 80 మంది హాజరైనారు.

పెనుమడ్లపూడిలో జరిగిన సమావేశానికి శ్రీ వడ్లపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. 60 మంది హాజరైనారు.

కొలనుకొండ సమావేశానికి 80 మంది వ్యవసాయ కార్మికులు హాజరైనారు. ఇంకుడు సమస్య, ఇండ్లస్థలాల సమస్యలు గురించి అనేకమంది దర్శిల్లో వాల్గొని ఇండ్లస్థలాల ఆక్రమణకు తమ సంపూర్ణతను తెలియచేశారు.

పై సమావేశాల్లో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి మల్లికార్జునరావు, తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ ఆకుల శివరామకృష్ణయ్య పాల్గొని ఆక్రమణ పోరాటం ప్రాముఖ్యతను గురించి ఆగస్టు 10 వ తేదీన మంగళగిరిలో జరిగే ప్రదర్శనను గురించి మాట్లాడారు.

తక్కెళ్ళపాడులో కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొన్నుల శివారెడ్డి భూ ఆక్రమణ - ఇండ్ల స్థలాల ఆక్రమణ పోరాటం ప్రాముఖ్యతను గురించి వివరించారు.

సిరిసిల్ల తాలూకాలో భూ ఆక్రమణ

సి. హెచ్. రాజేశ్వరరావు నాయకత్వాన

సిరిసిల్ల, ఆగస్టు 9

ఆగస్టు 15 న సిరిసిల్లలో ప్రజా ప్రదర్శన నిర్వహించాలని, తాలూకాలో రెండు గ్రామాలలో భూ ఆక్రమణ పోరాటం నిర్వహించాలని సిరిసిల్ల తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది.

ఆగస్టు 3 వ తేదీ జరిగిన ఈ సమావేశానికి శ్రీ కృష్ణానందం హాజరై జిల్లా సమితి నిర్ణయాలను వివరించారు.

తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మెట్టపల్లి నీరయ్య గత సంవత్సరం తాలూకాలో జరిగిన ఇంకుడు పోరాటం గురించి వివరించారు.

ఆగస్టు 10 వ తేదీ ఇంకుడు పోరాట యాత్ర నిర్వహించాలని కూడా నిర్ణయించారు.

భూపోరాటంలో విద్యార్థి యువజనులంతా పాల్గొనాలి

కేడిల్లి, ఆగస్టు 8

మెదక్ జిల్లా, నర్సాపూర్ తాలూకాలో ఆగస్టు 15 నుండి జరిగే భూ ఆక్రమణ పోరాటంలో విద్యార్థి యువజనులంతా పాల్గొనాలని దిగ్గాతాలూకా విద్యార్థి, యువజన ఫెడరేషన్ కన్వీనర్ శ్రీ వి. ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ నిర్బంధ చర్యలన్నీ లెక్కచేయకుండా పేద ప్రజలు ముందుకు సాగి ఈ పోరాటం తీవ్రంగా సాగినప్పుడే వరితనాలు దగ్గరుగుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పెద్దాపురం తాలూకాలో

పెద్దాపురం, ఆగస్టు 8

ఆగస్టు 10 వ తేదీ పెద్దాపురం డిప్యూటీ కలెక్టర్ వద్దకు ప్రజా ప్రదర్శనను నిర్వహించాలని, భూ ఆక్రమణ పోరాటాన్ని ఉధృతం గావించాలని పెద్దాపురం, సామర్లకోట పట్టణ కమ్యూనిస్టు సమితి నడ్డూర సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశం ఈ నెల 3 వ తేదీ శ్రీ బళ్ళ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీ బూనతి వెంకటనరసయ్య హాజరై రాజకీయ రిపోర్టు ఇచ్చారు.

పెద్దాపురం తాలూకా అనూరు - సూరంపాలెం గ్రామాల తాలూకు అడవి ఇంకుడు సాగుకు లాయకైనది వేలాది ఎకరాలు వున్నది. ఈ భూమి అనూరు, సూరంపాలెం, వాకతిప్పూరు, కొంతమర్లి గ్రామాలకు అనుకొనివుంది.

నెలకు భూమి కూడాలేని హరిజనులు తదితర వ్యవసాయ కార్మికులు సమాజ లేక ఇతివరకలోనే అటవీశాఖాధికారులకు ఆ భూమి పంపకం చేయించే ప్రయత్నాలు చేయుచున్నారని అనేకసార్లు అర్జీలు పెట్టుకోవడం జరిగింది. కాని ఏ విధమైన చర్య తీసుకొనివుండలేదు.

కాని ఈ అటవీ భూమిని హరిజనులకు, వ్యవసాయ కార్మికులకు, పేదప్రజలకు - పట్టాలను యివ్వాల్సిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఉప్పలపాడులో 600 మంది ప్రదర్శన

ఉప్పలపాడు, ఆగస్టు 9

బాపట్ల తాలూకా ఉప్పలపాడు గ్రామంలో భూ ఆక్రమణ పోరాటం సందర్భంగా ఆదివారంనాడు ప్రదర్శన జరిగింది.

ఉప్పలపాడు ఏరియా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం యిటీవల త్రికరణ రంగారావు అధ్యక్షతన జరిగింది. దాదాపు 300 మంది హాజరయ్యారు.

సమావేశానంతరం ఆదివారంనాడిక్కడ ఉరేగింపు జరిగింది. ఉరేగింపు తమవారి శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మంచికంటి నాగిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

బొంబాయిలో గవర్నరు భూముల ఆక్రమణ

51 మంది పి. యస్. పి., యస్. యస్. పి. కార్యకర్తల అరెస్టు

బొంబాయి, ఆగస్టు 9

బొంబాయి గవర్నర్‌కు రాష్ట్రపతిపాలనలోవున్న అదనపుభూములను వేరు ఎ.ఎస్.పి.పి. యస్. యస్. పి. కార్యకర్తలు ఆక్రమించడానికి 51 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఇక్కడ దక్షిణబొంబాయిలో చారిత్రాత్మక గవాలియా మైదానంనుండి 3 వేల మంది వాలంటీర్లతో ప్రదర్శనజరిగింది. దీనికి పార్లమెంటు సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్, కాసన సభ్యుడు డాక్టర్ దత్తా సమంత్ లు నాయకత్వం వహించారు.

ఈ గవాలియా మైదానంనుండే బయల్దేరి 24 సంవత్సరాల క్రితం గాంధీజీ 'క్విట్ ఇండియా' పిలుపు ఇచ్చారు.

చౌపాటీ వద్ద పోలీసు వలయాన్ని ప్రదర్శనకు చేరుతూ ఈ అరెస్టులు జరిగాయి. అనంతరం గవాలియా మైదానం వద్ద ప్రదర్శనకు సిద్ధంగా శ్రీ నాథ్‌పాయ్ ప్రసంగించారు.

28 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్య పోరాటం జరిపిన సోషలిస్టు శక్తులు, తిరిగి మరొక నూతన విప్లవం తీసుకురావడానికి ఇప్పుడు సమీకృత మయ్యాయని ఆయన అన్నారు.

అనేక కష్టాలు పడి తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని ఇందిరాగాంధీ అణచివేసే లక్ష్యంగల ఈ 'నూతన విప్లవం' ఈ చారిత్రాత్మక ప్రాంతంనుండే ప్రారంభించాలన్నారు.

యస్. యస్. పి. కార్యకర్తలచే 300 ఎకరాల ఆక్రమణ

లక్నో, ఆగస్టు 8

సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యకర్తలు లక్నో జిల్లాలోని భూస్వాములకి చెందిన 300 ఎకరాల భూమిని యీరోజు ఆక్రమించుకున్నారు.

భూ ఆక్రమణ ఉద్యమం యీరోజు మండి యస్. యస్. పి. ప్రారంభించింది.

లక్నోకు 32కి.మీ. దూరంలోవున్న మైలోరా గ్రామంలో ఈభూమిని ఆక్రమించుకున్నారు.

శ్రీమతి ముమ్మిదేవి నాయకత్వాన ఈ ఆక్రమణలు జరిగాయి.

మాజీ కేంద్రమంత్రి షానవాజ్‌ఖాన్‌కు చెందిన 500 ఎకరాల భూమిని ఆక్రమించుకునేందుకు యస్. యస్. పి. పార్లమెంటు సభ్యుడు శ్రీ నాగేశ్వర్‌షాహ నాయకత్వాన యస్. యస్. పి. కార్యకర్తలు కొంతమంది సోహానాపూర్ చేరుకున్నారు.

రాష్ట్రంలో ప్రముఖ సంఘనాయకుడైన యశ్‌పాలు శ్రీ సూర్జిత్‌సింగ్ మజీదియా శ్రీ సురేంద్రసింగ్ మజీదియాను చేరిన నాలుగు పెద్ద క్షేత్రాలను ఆక్రమించుకునేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

మాస్కోకు త్వరలో బ్రాంట్ పయనం

సోవియట్ - పశ్చిమ జర్మనీల ఒప్పందంపై సంతకం చేసేందుకు

బాన్, ఆగస్టు 9

సోవియట్ యూనియన్ మధ్య జరిగిన ఒప్పందంపై సంతకం చేయుటకు పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ త్వరలో మాస్కోకు వెళ్ళనున్నారు.

ఇరు దేశాలమధ్య జరిగిన ఒప్పందాన్ని పశ్చిమ జర్మనీ మంత్రివర్గం ఆమోదించింది. ఒప్పందంపై సంతకం చేయుటకు బ్రాంట్ మాస్కో వెళ్ళాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రముఖ్య ప్రతినిధి ఒకరు గత రాత్రి యీ విషయాన్ని ప్రకటించారు.

మంత్రివర్గ సమావేశంలో విదేశాంగ మంత్రి వాల్టర్ షీల్ ఒప్పందంపై పూర్తి వివరణ యిచ్చారు.

ఒప్పందాన్ని గూర్చి తిరిగి చర్చించుటకు మంత్రివర్గం తిరిగి మంగళవారం సమావేశం కానున్నది.

ఛాన్సలర్ బ్రాంట్ మంత్రివర్గ సమావేశంలో పార్లమెంటుకు నార్వేనుండి వచ్చారు. బ్రాంట్ ప్రస్తుతం నార్వేలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

సోవియట్ - పశ్చిమ జర్మనీల మధ్య జరిగిన ఒప్పందాన్ని చర్చించుటకు మంత్రివర్గం పూర్తిగా హాజరయింది

లావోస్ ప్రధానికి పాథెట్‌లావో నాయకుని సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫౌమాకు పాథెట్‌లావో నాయకుడు ప్రిన్స్ సౌఫాన్‌వాంగ్ ఒక సందేశం పంపారు.

ఇటువంటి ప్రతినిధుల త్వరలో సమావేశం కావాలని పాథెట్ లావో నాయకులు కోరారు.

వి. వి. సి. వార్తా సంస్థ యీ విషయాన్ని తెలియజేస్తున్నది.

లావోస్‌లో శాంతిని సాధించుటకు అన్ని పక్షాల ప్రతినిధులను సమావేశ పరచాలని, మరియు ప్రిన్స్ ప్రతినిధులు సమావేశమవ్వాలని ఆనందంగా పేర్కొనండింది.

ఆగస్టు 25 న మక్దూం ప్రథమ వర్ధంతి ఉత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 7

మహాకవి మక్దూం మొహియుద్దీన్ ప్రథమ వర్ధంతి ఉత్సవం ఆగస్టు 25 వ తేదీన హైదరాబాద్, విజయవాడ, గుంటూరు పట్టణాలలో జరుగుతుంది.

ఈ వర్ధంతి పుర్వసంగా పార్లమెంటుకు ప్రముఖ కథానాయకుడు శ్రీ కృష్ణ దూతన్. శ్రీ సల్మాసిద్దీకీలు ఆగస్టు 24 న హైదరాబాద్ చేరుకుంటారు.

కిషన్స్ వర్కింగ్ హౌస్ (శిల్పి) ప్రచురించిన 'మక్దూం' అనే ఒక చిన్న గ్రంథాన్ని కూడా ఆ సందర్భంలో విడుదల చేస్తారు. ఆ గ్రంథాన్ని డాక్టర్ రాజహమీద్‌గౌడ్ రచించారు.

మక్దూం ఉర్దూ, తెలుగు అను వారాలను విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌసువారు ప్రచురిస్తున్నారు.

ఈ సందర్భంలోనే ఉర్దూ వారపత్రిక 'నయా అహద్' ప్రత్యేక సంచిక వెలువడుతుంది.

గిరిజన వీరుని వర్ధంతి

బెల్లంపల్లి, ఆగస్టు 8

అదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలో 1940 సంవత్సరంలో జరిగిన గిరిజన తిరుగుబాటు ఉద్యమంలో అమరులైనవీర గిరిజన వీరుడు శ్రీ కొమరంభీమ్ వర్ధంతిని ఆగస్టు 1 వ తేదీన లక్ష్మిపేట తాలూకా దేవపూర్ గ్రామంలో జరిపారు.

ఈ వర్ధంతి ఉత్సవంలో శ్రీ చిదంబరం వక్తానాన్ని అవిష్కరించారు. శ్రీ కొమురం భీమ్ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ నరసయ్య ప్రసంగించారు.

సూయజ్ ప్రాంతంలో పోరాట విరమణ మండలం

వాషింగ్టన్, ఆగస్టు 8

సూయజ్ కాల్వకు ఉభయ పార్శ్వాలా 5 కి.మీ. మీటర్ల విస్తీర్ణంలో పోరాట విరమణ మండలం వుంటుంది. ఈప్రదేశం అవతలి భాగంలోనే సైన్యంవుంటుంది.

ఈ మండలాలను కాపలా కాయడం ప్రధానంగా ఇజ్రాయిల్, ఐక్య అరబ్ రిపబ్లిక్‌ల బాధ్యత అని, ఈ బాధ్యత నిర్వహణలో బారన శాంతి పర్యవేక్షణ సిబ్బంది సహాయం తీసుకొంటారనీ అధికార వర్గాలవారు చెప్పారు.

సూయజ్ మండలం పొడవునా బారన శాంతి పర్యవేక్షక సైనికులు వందమంది వున్నారు.

ప్రగతి నికేతన్

బాల బాలికల కాన్వెంటు స్కూలు

4 వ నెంబరు పోలీసు స్టేషన్ వద్ద

సూర్యారావుపేట :: విజయవాడ - 2.

హాస్టలు నిర్వహణకు పెంకలపై గ్రేడు ఉపాధ్యాయులు మరియు 10 వ తరగతి చదివినవారు కావలయును.

వివరములకు వెంటనే ప్రిన్సిపాల్‌ను సంప్రదించండి.

కరస్పాండెంటు,

ఫోను :: 7971.

ప్యాస్! ప్యాస్! ప్యాస్!

"శ్రీ గిరిజా గైడ్"

కొంటె "ప్యాస్"

శ్రీ గిరిజా గైడ్స్

3, 4, 5 తరగతులకు

శ్రేష్ఠమైనవి!

రచన:

శ్రీ బి. శోభనాచలం

Suvarna

1970 లో మీ అదృష్టం

మీ కిష్టమైన పువ్వుపేరు తెలుపుతూ మీ చిరునామాతో ఒక కార్డు వ్రాయండి. రానున్న 12 నెలల్లో మీ వ్యాపారంలో లాభపడ్డారు. ఉద్యోగంలో ప్రమోషన్ట్రాన్స్‌ఫర్‌లు, జననం వివాహం మొదలగు వాటికి సలహాలు. దుష్టశక్తులబారినుండి నివారణ ఉపాయాలు తెలుపుతూ ఒక పాంఫ్లెట్ రు. 1.25 లకు మాత్రమే (పోస్టేజీ అదనం) పంపబడును. ఒకసారి ప్రయత్నంచేసి చూడండి.

PT. DEVDUTT SHASTRI.
Raj Jyotishi (vav) P. B. 86,
Jullundur City.



తెలుగులో

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

★

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి. ఐ. లెనిన్ రు. 1-80
2. మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం „ రు. 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు „ రు. 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం „ రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి „ రు. 0-25
6. విప్లవ పదజాలం „ రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు „ రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం „ రు. 0-10

★

పోస్టేజి అదనం — ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, (ఏలూరుపేట) విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

ADMA 2K

పట్టాల సాధనకు ఆందోళన

బందరులో కార్యాచరణ కమిటీ ఏర్పాటు

బందరు, ఆగస్టు 9

బందరులో ఇండ్ల స్థలాల, బంజరు భూముల పట్టాల సాధనకై ఆందోళన జరిపేందుకుగాను ఇటీవల జరిగిన ఒక సదస్సులో కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేయబడింది. వివిధ పార్టీలు, ప్రజా, కార్మికసంస్థలు ఈ ఆందోళనకు తోడ్పాటు నివ్వవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ సదస్సు తీర్మానించింది.

సదస్సుకు శ్రీ రావూరి రామయ్య అధ్యక్షత వహించారు.

వివిధ ప్రాంతాల నుండి 70 మంది సదస్సుకు హాజరయ్యారు.

దేశవ్యాపితంగా కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న భూ పోరాట ప్రాముఖ్యతను ప్రసంగించారు.

పెద్దాపురం తాలూకాలో

పెద్దాపురం, ఆగస్టు 8

ఆగస్టు 10 వ తేదీ పెద్దాపురం డిప్యూటీ కలెక్టర్ వద్దకు ప్రజా ప్రదర్శనను నిర్వహించాలని, భూ ఆక్రమణ పోరాటాన్ని ఉధృతం గావించాలని పెద్దాపురం, సామర్లకోట పట్టణ కమ్యూనిస్టు సమితి నడ్డూర సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశం ఈ నెల 3 వ తేదీ శ్రీ బళ్ళ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీ బూనతి వెంకటనరసయ్య హాజరై రాజకీయ రిపోర్టు ఇచ్చారు.

పెద్దాపురం తాలూకా అనూరు - సూరంపాలెం గ్రామాల తాలూకు అడవి ఇంకుడు సాగుకు లాయకైనది వేలాది ఎకరాలు వున్నది. ఈ భూమి అనూరు, సూరంపాలెం, వాకతిప్పూరు, కొంతమర్లి గ్రామాలకు అనుకొనివుంది.

నెలకు భూమి కూడాలేని హరిజనులు తదితర వ్యవసాయ కార్మికులు సమాజ లేక ఇతివరకలోనే అటవీశాఖాధికారులకు ఆ భూమి పంపకం చేయించే ప్రయత్నాలు చేయుచున్నారని అనేకసార్లు అర్జీలు పెట్టుకోవడం జరిగింది. కాని ఏ విధమైన చర్య తీసుకొనివుండలేదు.

కాని ఈ అటవీ భూమిని హరిజనులకు, వ్యవసాయ కార్మికులకు, పేదప్రజలకు - పట్టాలను యివ్వాల్సిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఉప్పలపాడులో 600 మంది ప్రదర్శన

ఉప్పలపాడు, ఆగస్టు 9

బాపట్ల తాలూకా ఉప్పలపాడు గ్రామంలో భూ ఆక్రమణ పోరాటం సందర్భంగా ఆదివారంనాడు ప్రదర్శన జరిగింది.

ఉప్పలపాడు ఏరియా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం యిటీవల త్రికరణ రంగారావు అధ్యక్షతన జరిగింది. దాదాపు 300 మంది హాజరయ్యారు.

సమావేశానంతరం ఆదివారంనాడిక్కడ ఉరేగింపు జరిగింది. ఉరేగింపు తమవారి శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మంచికంటి నాగిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

10 వేల మంది వలంటీర్ల సమీకరణ

మహారాష్ట్ర కమ్యూనిస్టుసమితి నిర్ణయం

నాగపూర్, ఆగస్టు 9

బడా భూస్వాముల ఆక్రమణలోవున్న భూమిని తిరిగి ఆక్రమించే సందర్భంగా ఆగస్టు 15 న సత్యాగ్రహం జరిపేందుకు 10 వేలమంది వలంటీర్లను సమీకరించాలని మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి సంకల్పించింది.

ఈ విషయాన్ని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. బి. బర్దన్ విన్న వత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఆయన మంత్రివర్గసభ్యులు అదనపు హెడ్ పార్టిసెర్ దేశముఖ్ తదితరులు భూములను ఆక్రమించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీ బర్దన్ చెప్పారు.

రాజస్థాన్ బెదిరింపు

జైపూర్, ఆగస్టు 8

భూ ఆక్రమణ ఉద్యమాన్ని ఏమాత్రం సహించమని రాజస్థాన్ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

భూపోరాటాన్ని గట్టిగా ఎదుర్కొనవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

ఇక్కడ జూన్ ఒకటిన భారతకమ్యూనిస్టు పార్టీ భూ ఆక్రమణ జరుపుతున్న విషయం పాఠకులెరిగినదే.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూరిపల్లి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర లిథో ప్రింటర్స్, విజయవాడ-1